RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :B.VENKANNA KARIMNAGAR VOLUME:17 ISSUE:355 WEDNESDAY ,APRIL ,22,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :355 బుధవారం , ఏప్రిల్ 22, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సమ్మె ఆలోచన విరమించండి

### ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం వినతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

టీజీఎస్ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో - మిగతా2లో



## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. - మిగతా2లో



## అప్పుడు కెసిఆర్‌కు..ఇప్పుడు రేవంత్‌కు ఎటిఎంలా మారిన కాళేశ్వరం ప్రాజెక్ట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాళేశ్వరం ప్రాజెక్ట్ పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ. 9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరి- మిగతా2లో

## తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాం చందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గతపదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. - మిగతా2లో



## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

### నార్వే బృందందతో మంత్రి శ్రీధర బాబు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే - మిగతా2లో

## ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే దిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, - మిగతా2లో



## అబద్దాలు చెప్పడంలో కెసిఆర్ దిట్ట

తెలంగాణ పత్రిక ప్రతినిధి

వ్యవసాయ మోటర్లకు కరెంట్ మీటర్లు పెట్టాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం జగిత్యాల సభలో కేసీఆర్ చెప్పినవన్నీ కేంద్రం నిధులతో చేసినవేనని చెప్పారు. కేసీఆర్.. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిల చెల్లింపులు చేయలేదు. భూముల ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. 72 ఏళ్ల వయసులోనూ కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడారని విమర్శించారు. - మిగతా2లో



## మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్ధతు ప్రకటించాయని ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న తెలిపారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవు తున్నా.. ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం విచారకరమన్నారు. సమ్మె కొనసాగుతుందని అన్నారు.

- మిగతా2లో



## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

### మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఉగ్రవాది అని సంబోధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. ఓ జాతీయ పార్టీ అధ్యక్షుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం గల నాయకుడిగా ఖర్గేకు పేరు ఉందని ప్రస్తావించారు. బాధ్యాతాయుతమైన ప్రధాన - మిగతా2లో



## ఎందరో ఆత్మ బలి దానాలతో తెలంగాణ

### ఏ ఒక్కరి వల్లనో రాలేదు: కడియం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సకల జనుల పోరాటం, ఎందరో ఆత్మబలిదానాల వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ ఏర్పడలేదన్నారు. అయితే దీనిని తానే తెచ్చానని కెసిఆర్ చెప్పుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం - మిగతా2లో



## భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ

-మొదటిపేజీ తరువాయి

భూ వివాదాల పరిష్కారంలో తెలంగాణకు కొత్త దిశ సాకారమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలోని కూసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ జరిగిందని పేర్కొన్నారు. భూభారతి పోర్టల్‌తో భూమి హక్కులకు శాశ్వత భరోసా కల్పించామని చెప్పుకొచ్చారు. ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించామని వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధన ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. భూభారతి పోర్టల్ రైతులకు భద్రత, కుటుంబాలకు నమ్మకమని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఐదు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలవుతోందని చెప్పుకొచ్చారు. ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలు ఒకే ఎలాట్‌ఫామ్‌లోకి తీసుకొచ్చామని తెలిపారు. దేశానికి ఆదర్శంగా భూభారతి పోర్టల్ ఉంటుందని వ్యాఖ్యాని ంచారు. కూసుమంచిలో చారిత్రాత్మకంగా తొలి నమోదు చేశామని వివరించారు. రైతు భూమి హక్కులకు ఓ స్పష్టత ఇచ్చామని.. సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పుకొచ్చారు. సర్వే మ్యాప్‌తో యాజమాన్యంపై ఎలాంటి సందేహం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఆధునాతన టెక్నాలజీతో ఖచ్చితమైన భూసర్వేలు చేపడతామని.. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో పెట్టుబడుల కోసం నార్వే కంపెనీలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి వివరించారు. మంత్రి శ్రీధర్ బాబుతో నార్వే ప్రతినిధులు ఈరోజు మంగళవారం సచివాలయంలో భేటీ అయ్యారు. మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలో హై లెవల్ డెలిగేషన్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రితో వారు చర్చించారు. 'తెలంగాణ–నార్వే' ద్వైపాక్షిక సహకారంపై కీలక చర్చలు జరిగాయి. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్రంలో అనుకూల విధానాలు ఉన్నాయని తెలిపారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మాన్యు ఫ్యాక్చరింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ఏఐ,లక్లైమేట్ టెక్, హెల్త్ టెక్ రంగాల్లో కలసి పని చేసేందుకు రోడ్ మ్యాప్ సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. 'తెలంగాణ–నార్వే వర్కింగ్ గ్రూప్' ఏర్పాటు ప్రతిపాదనపై కూడా చర్చించారు. పెట్టుబడులకు తెలంగాణతో కలిసి పనిచేయడానికి నార్వే సిద్ధమని రాయబారి వెల్లడించారు.

## అబద్దాలు చెప్పడంలో కెసిఆర్ దిట్ట

-మొదటిపేజీ తరువాయి

కేసీఆర్.. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిల చెల్లింపులు చేయలేదు. భూముల ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. 72 ఏళ్ల వయసులోనూ కేసీఆర్ పచ్చి అబద్దాలు మాట్లాడారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. ఆయన హయాంలోనే సివిల్ సప్లయ్‌లో అక్రమాలు ప్రారంభమ య్యాయి. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆనాటి నుంచి కేసీఆర్ కోవర్టు. ఆయన పేరుకే కాంగ్రెస్ నిజానికి బీఆర్ఎస్ కార్యకర్త అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత సివిల్ సప్లయ్‌లో అక్రమాలను ఉత్తమ్ కొనసాగిస్తు న్నారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లులో కరెంట్ మీటర్ అనేది లేనేలేదు. రైతుల వద్ద కరెంట్ బిల్లు వసూలు చేయాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలు అడిగిన మహిళలపై దౌర్జన్యాలు చేయించారు. తెలంగాణలో రైతులను ఆదుకోలేదు కానీ, పంజాబ్‌కు వెళ్లి చెక్కులు ఇచ్చి వచ్చారని అర్వింద్ విమర్శించారు.

## ఖర్గేవి దిగజారుడు వ్యాఖ్యలు

-మొదటిపేజీ తరువాయి

ఖర్గే.. మోదీపై పదే పదే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండటం.. ఆ పార్టీలో నెలకొన్న నైరాశ్యాన్ని బట్టబయలు చేస్తోందని విమర్శించారు. ఉగ్రవాదాన్ని అణచివేయడంలో అహోరాత్రులు శ్రమిస్తున్న మోదీని ఉగ్రవాదిగా సంబోధించే ముందు.. ఉగ్రవాదులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలేసుకుని తిరిగిన విషయాన్ని మల్లికార్జున్ ఖర్గే గుర్తుపెట్టుకుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో.. కశ్మీర్ వేర్పాటువాద ఉగ్రవాది యాసిన్ మాలిక్‌తో చర్చలు జరిపిన విషయం ఖర్గేకు గుర్తులేదా..? అని ప్రశ్నించారు. ప్రధానిని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. రాజకీయాల్లో మరీముఖ్యంగా ఎన్నికల ప్రచారంలో విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు సహజమని.. కానీ ఈ ప్రయత్నంలో వ్యక్తిగత దూషణలకు చోటులేదని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ కావాల్సినంత విషం కక్కారని ఆగ్రహించారు. ఎన్నికల ప్రచారంలో మహిళలు తమను ద్వేషిస్తున్నారని తెలిసి ఆవేదనతో, ఆక్రోషంతో ప్రధానమంత్రి మీద ఇలాంటి విమర్శలు చేయడం సరికాదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఎందరో ఆత్మబలిదానాలతో తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు వాళ్లే నీతులు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 'నేను ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉన్నాను కాబట్టి రాజకీయాలలో నిలబడగలిగాను' అని ఎమ్మెల్యే వెల్లడించారు. అవినీతి, అక్రమాలకు దూరంగా ఉన్నానని.. అందుకే 35 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో తప్పుడు పనులు చేసి తలవంపులు తీసుకువచ్చిన వారు చాలా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నేను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగానే నా పని తీరు ఉంటుంది' అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.

# సమ్మె ఆలోచన విరమించండి

-మొదటిపేజీ తరువాయి

టీజీఎస్ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించాలని వారికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మీ సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మికులకు ఆయన స్పష్టం చేశారు. ఆర్టీసి బలోపేతానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. కార్మికులు ప్రయాణికుల దృష్టిలో ఆలోచించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రతి విషయంలోనూ సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఇప్పటికిప్పుడు చర్చకు తాము సిద్ధమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు వద్దంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొనడం బాధాకరమన్నారు. హైడ్రాను రద్దు చేస్తామంటే కబ్జాదారులకు మద్దతు ఇవ్వడమేనని మంత్రి పొన్నం అభిప్రాయపడ్డారు. జగిత్యాలలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహించింది. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం మహాలక్ష్మి వద్దని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొనడం పట్ల పొన్నం తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖ రాశారు. భాజపా, తెదేపా నేతలు, జనసేన అధినేత వ్యాఖ్యలు సముచితంగా లేవు. రాష్ట్ర విభజన అనుచితంగా జరిగినట్లు చేసే వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయి. మీరు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలి. విభజనపై ఎంపీ తేజస్వి వ్యాఖ్యల విషయమై స్పీకర్‌కు లేఖ రాయాలి. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చూడాలి. రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం అని లేఖలో పొన్నం పేర్కొన్నారు.

# అప్పుడు కెసిఆర్‌కు..ఇప్పుడు రేవంత్‌కు

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి మాట మార్చారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో జరిగిన స్కామ్ రూ.లక్ష కోట్లా? రూ.9వేల కోట్లా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిపై అయినా ప్రభుత్వం చర్యలు తీసుకుందా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రాహువు, కేసీఆర్ కేతువు అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్, రేవంత్ భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు.. ఇప్పుడు కాంగ్రెస్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. కేంద్రానికి రేవంత్‌రెడ్డి రాసిన లేఖలో ఏముందని అడిగారు. రూ.9వేల కోట్ల అవినీతిపై దర్యాప్తు జరపాలని సీఎం రేవంత్ అంటున్నారని.. మరి లక్ష కోట్ల స్కామ్ గురించి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. రేవంత్ రాసిన లేఖలను కరపత్రాల రూపంలో ఇంటింటికీ పంచుతామన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఒక్కొక్కరూ ఒక్కోలా మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళలు ఉన్నతస్థాయికి వెళ్లాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని కేంద్ర మంత్రి తెలిపారు. మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం మూర్ఖత్వమని మండిపడ్డారు. ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీకి పదవులు ఇస్తే మొత్తం మహిళలకు పదవులు వచ్చినట్టు భావిస్తున్నారన్నారు. విపక్షాల కుటుంబాల్లోని మహిళలకు పదవులు వస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగితే.. సీఎం రేవంత్ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్లేస్‌లో కూర్చోవాలని రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారంటూ కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. మహిళా బిల్లు వీగిపోవడానికి స్టాలిన్, రేవంత్ రెడ్డినే కారణమని ఆరోపించారు.

# తెలంగాణకు పదేళ్లలో కేంద్రం రూ.12 లక్షల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం భారీగా నిధులు ఇచ్చిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన మేరకు చేయూతను ఇస్తోందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.12 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. అలాగే గత రెండేళ్లలో రూ. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందని ఆయన వివరించారు. దీనిపై తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. అందుకు మీరు సిద్ధమా అంటూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సవాల్ విసిరారు. ఈ అంశంపై మీరు ఇద్దరు ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమన్నారు. ఈ సవాల్‌ను స్వీకరించి చెబితే తాను సైతం చర్చకు సిద్ధమని కుండబద్ధలు కొడతానన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తమ వద్ద రాయబారాలు నడపడం లేదని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి.. ఆ పార్టీ నేతల వద్ద మోకరిల్లుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సీబీఐకి ఇవ్వమంటే.. నాణ్యత లేని బ్యారేజీలను మాత్రమే సీబీఐకి అప్పగించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. దీనిని కాళేశ్వరం మొత్తం మీద సీబీఐ విచారణ అంటే ఎలా? అంటూ ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మోటార్లకు మీటర్లు కాదు.. గత పదేళ్లలో టీఆర్ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ అక్రమ మీటర్లు వేసి రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకే సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్‌లు సమావేశాలు పెట్టినట్లుగా ఉందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు పేర్కొన్నారు.

# ఔను ..లాయర్లతో మాట్లాడడానికే ఢిల్లీ వెళ్లా

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం అన్నారు. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరపున అనామక లాయర్‌ను పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారని హరీశ్‌రావు అన్నారు. నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికే కాంగ్రెస్ సభ పెట్టడం పై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుందని సెటైర్లు వేశారు. కేసీఆర్ స్థాయి ఏంటో, రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. కానీ రేవంత్ పదేపదే క ఎసిఆర్ పేరు ఎత్తడం, ఆయనకున్న భయాన్ని గుర్తు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ ఇప్పటికైనా హుందాగా మాట్లాడితే వచ్చే ఎన్నికల్లో కనీసం డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు.కేసీఆర్ సభకు పోటీగా సీఎం రేవంత్ రెడ్డి నిన్న సభ పెట్టి తన కురచ బుద్ధి బయట పెట్టుకున్నాడని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభను ముందుగానే నిర్ణయించామని.. కానీ సంకుచిత మనస్తత్వంతో రేవంత్ రెడ్డి పోటీగా సభ పెట్టారని అన్నారు. కేసీఆర్ మాట్లాడే సమయానికి మైక్ పట్టుకున్నాడని విమర్శించారు. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డి తీరు ఉందని ఎద్దేవా చేశారు. సోషల్‌మీడియాలో కేసీఆర్ ప్రసంగాన్ని 36లక్షల మంది లైవ్ చూశారని హరీశ్‌రావు తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కనీసం 4 లక్షల మంది కూడా చూడలేదని అన్నారు. కాంగ్రెస్ అఫిషియల్ సైట్‌లో కేవలం 54 మంది చూశారని పేర్కొన్నారు.

# మరో సకలజనుల సమ్మెలా ఆర్టీసీ సమ్మె

-మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీని మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే.. మూసీ అభివృద్ధి ఎలా చేస్తున్నారు.. ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఆర్టీసీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలి. ఆర్టీసీ సమ్మె.. మరో సకల జనుల సమ్మెగా మారబోతోందని జేఏసీ ఛైర్మన్ వెంకన్న హెచ్చరించారు. సమ్మె ప్రారంభం అవుతున్నా.. ఇప్పటి వరకు ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం మమ్మల్ని చర్చలకు పిలవలేదని.. సమ్మె నివారణ కోసం కనీస చర్యలు తీసుకోవటం లేదన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలని అడుగుతున్న పట్టించుకోలేదని.. అధికారంలోని కాంగ్రెస్ పార్టీ.. తన మేనిఫెస్టో లో ఈ అంశాన్ని పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తప్పని పరిస్థితుల్లోనే సమ్మె చేస్తున్నామన్నారు. ఇవి బస్సులు తీసుకొస్తున్న ప్రభుత్వం.. హైదరాబాద్ డిపోల్లో ఉన్న ఉద్యోగులను జిల్లాలకు పంపే ప్రయత్నం చేస్తుందని.. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలో భాగంగానే ఇస్తున్నారని విమర్శించారు జేఏసీ ఛైర్మన్ వెంకన్న. సమ్మె చేయకుండా కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఎవరు భయపడొద్దని.. కార్మికులు అందరూ సమ్మె చేయడానికీ సిద్ధంగా ఉన్నారంటూ స్పష్టం చేశారాయన. కాలయాపన కోసమే కమిటీ అంటున్నారని.. మెట్రో రైల్ వ్యవస్థను వెంటనే విలీనం చేసిన ప్రభుత్వం.. ఆర్టీసీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు.. ప్రభుత్వం పిలిస్తే చర్చలకు వెళ్లటానికి జేఏసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# బోయినపల్లి పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మిక తనిఖీ






సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించిన ఎస్పీ, దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన నిఘా పెట్టాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. తెలియని కాల్స్, మెసేజ్‌లు, లింకులు, OTPలను ఎవరితోనూ పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించి, ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు కలిసి సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని సూచించారు. గంజాయి, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీలో ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ









**-రైతులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి.**
**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ బూర్గంపహాడ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, విద్యా కార్యక్రమాల అమలు, పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్, డ్రాయింగ్ పోటీలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని , మరింత విస్తృతంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు తదితర సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సదుపాయాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల కిచెన్ షెడ్‌ను పరిశీలించి, మెనూ ప్రకారం పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాజా కూరగాయల వినియోగం, ఆహార తయారీ, వడ్డింపులో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలపై కూడా ఆరా తీశారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. అనంతరం బూర్గంపహాడ్ వ్యవసాయ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించి, మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని తనిఖీ చేశారు. ధాన్యం నాణ్యత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పురోగతి, పెండింగ్ ధాన్యం వివరాలు తెలుసుకుని, సన్న దొడ్డు రకం ధాన్యాల కొనుగోలుకు వేర్వేరు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుని, లైటింగ్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని అధికారులను ఆదేశించారు. పి.ఆర్-- 126 దొడ్డు రకం ధాన్యం నాణ్యతపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలపై వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి, పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్యపై పూర్తి వివరాలు సేకరించి ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో స్పష్టత తీసుకువచ్చి రైతులకు నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ప్రతి రైతు వద్ద ఉన్న చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని, ఎవరూ నష్టపోకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు రిజిస్టర్, రసీదు పుస్తకాలను పరిశీలించి నమోదు విధానాన్ని సమీక్షించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఎంపీడీవో జమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో అత్యాధునిక అవుట్‌సోర్స్ అంబులెన్స్ సేవలు ప్రారంభం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21





సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు అత్యుత్తమ అత్యవసర వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో, కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక అవుట్‌సోర్స్ అంబులెన్స్ (పులి ఎక్యుపెడ్ అంబులెన్స్) సేవలను ఈరోజు ముఖ్య వైద్య అధికారి (సీఎమ్ఓ) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎంఓ అంబులెన్స్‌ను ప్రారంభించి, అందులోని వైద్య సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ క్రింది వివరాలను వెల్లడించారు: ముఖ్య అంశాలు: అధునాతన పరికరాలు: ఈ అంబులెన్స్‌లో అత్యవసర పరిస్థితుల కోసం వెంటిలేటర్, మల్టీ-పారా మానిటర్, డీఫిబ్రిలేటర్ ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయి. రోగిని మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించే సమయంలో రోగిని ప్రాణాపాయం నుంచి తప్పించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తుంది. ఈ అత్యాధునిక అంబులెన్స్ అందుబాటులోకి రావడం వల్ల క్రిటికల్ కేర్ అవసరమైన రోగులను వేగంగా, సురక్షితంగా ఉన్నత చికిత్స కేంద్రాలకు తరలించడానికి వీలవుతుంది."ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఉన్నతాధికారులు, వైద్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక ప్రధాన కార్యదర్శిగా కాకెల్లి సైమన్ నియామకం

కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 21: (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాకెల్లి సైమన్‌ను నియమిస్తూ సంస్థ వ్యవస్థాపకులు నారాల సత్యనారాయణ నియామక పత్రాన్ని విడుదల చేశారు. 1969 తెలంగాణ ఉద్యమం కాలం నుంచి ఉద్యమ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ వచ్చిన సైమన్ సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సంస్థ వైస్ చైర్మన్ తోటేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ఉద్యమ స్ఫూర్తితో పనిచేసే నాయకుడిగా సైమన్‌కు మంచి అనుభవం ఉందని, ఆయన నాయకత్వంలో సంస్థ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కాకెల్లి సైమన్ మాట్లాడుతూ, సంస్థ లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తానని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, కురిమెళ్ళ శంకర్ తదితరులు సైమన్‌ను అభినందించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రతిష్ట కోసం విరాళం



ఇల్లంతకుంట 21 ఏప్రిల్ తెలంగాణ పత్రిక

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహా ప్రతిష్ట కోసం గౌడ సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఏర్పాటుకు విరాళాలు అందించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం వెల్జిపూర్ గ్రామంలో విగ్రహా ప్రతిష్ఠా కార్యక్రమంపై బండారి శ్రీనివాస్, వంగ జ్ఞానేశ్వర్‌లతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ గౌడ సంఘం సభ్యులు విగ్రహా ఏర్పాటు కోసం 10,116 విరాళంగా అందజేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ.. విరాళాలు త్వరగా జమైతే మరో 15 రోజుల్లో విగ్రహా కోసం వెళ్తామని వెల్లడించారు. మే 20వ తేదీలోపు విగ్రహా ప్రతిష్ఠా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కుల బాంధవులందరూ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఏరియాలో సీఎం పిఎఫ్ పత్రాల పంపిణీ కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, మార్చి 2025 నాటికి సంబంధించిన సీఎంపీఎఫ్ (సి ఎం పి ఎఫ్) పత్రాల పంపిణీ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కాంట్రాక్ట్ ఉద్యోగులకు మార్చి 2025 వరకు సంబంధించిన సీఎంపీఎఫ్ పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమం వారి భవిష్యత్ భద్రతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. సీఎంపీఎఫ్ పథకం ఉద్యోగుల భవిష్యత్తుకు ఆర్థిక భద్రతను కల్పించే కీలక సాధనమని పేర్కొన్నారు. అలాగే, భద్రతా దృష్ట్యా ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగి తప్పనిసరిగా బీమా (ఇన్సూరెన్స్) కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న వివిధ పథకాలను వినియోగించుకుని కుటుంబ భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తో పాటు, ఏజీఎం (సివిల్) రామకృష్ణ ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహనరావు ఎఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య ఐఎన్‌టీయూసీ తరపున పిట్ సెక్రటరీ సాగర్ తదితర అధికారులు కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అన్నప్రాసన, జన్మదిన వేడుకలు

రాయికల్ మండల ఏప్రిల్ 21(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ గ్రామంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం కేక్ కట్ చేసి చిన్నారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పాలకుర్తి గంగ జల చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖలో రెగ్యులర్ ABCWO ని నియమించాలి

-ఒక్క అధికారికి ఇన్ని బాధ్యతలా
-నిబంధనలకు నీళ్లు పర్యవేక్షణ శూన్యం
-కలెక్టర్ స్పందించండి.
-డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ తేజ్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులతో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామ్ చరణ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖలో రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ ని నియమించాలన్నారు. సంక్షేమ హాస్టల్లో రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ లేకపోవడం వలన పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జరగడం లేదన్నారు. ప్రస్తుతం ఎఫ్ఏసి ఏబిసిడబ్ల్యుఓ గా విధులు నిర్వహిస్తున్నటువంటి భద్రాచలం పట్టణంలోని ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వార్డెన్ జిల్లాలోని హాస్టల్స్ రెగ్యులర్ విసిటింగ్, విద్యార్థులతో మాట్లాడడం పర్యవేక్షణ పూర్తిస్థాయిలో జరగడం లేదన్నారు. మణుగూరు, పినపాక, భద్రాచలం, అశ్వారావుపేట ఏజెన్సీ మండలాల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో మెనూ అందక, అధికారుల పర్యవేక్షణ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండు హాస్టళ్లకు హెచ్ డబ్ల్యు ఓ గా విధులు నిర్వహిస్తున్న అధికారికి ఏబిసిడబ్ల్యూఓ గా బాధ్యతలు ఇవ్వడం అంటే ఏ జీవో ప్రకారం అడ్మినిస్ట్రేషన్ డ్యూటీ చేస్తున్నారో తెల్చాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. పినపాక ఎస్టీ వెల్ఫేర్ సంబంధించిన ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ కి మణుగూరు బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ అధికారులు తన ఇష్టానుసారంగా అప్పగించారన్నారు. బీసీ సంక్షేమ శాఖలో అనేక గందరగోల పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వార్డెన్స్ డ్యూటీ టైమింగ్స్ ప్రకారం ఉండడం లేదన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ కమిషన్ కి రెగ్యులర్ ఏబిసిడబ్ల్యుఓ ను నియమించాలని లేఖ రాశామన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ జోక్యం చేసుకుని రెగ్యులర్ ఏబిసిడబ్ల్యూఓ ను నియమించాలన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా కల్పించాలి: పొలాస నరేందర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, తెలంగాణ పత్రిక



డీలిమిటేషన్‌కు సంబంధం లేకుండా ప్రభుత్వం--విపక్షాలు సమన్వయంతో సాంకేతిక మార్పులు చేసి ఒకే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌తో పాటు బీసీ మహిళలకు సబ్‌కోటా కల్పించాలని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ ఇంచార్జీ పొలాస నరేందర్ డిమాండ్ చేశారు.దేశ మహిళా జనాభాలో సుమారు 40 కోట్ల మంది బీసీ మహిళలు ఉన్నందున వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక సబ్‌కోటా అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మరియు విపక్షాలు సమిష్టిగా చర్చించి ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు మరికొంత కాలం జీవించి, దేశ ప్రధానిగా ఉన్నట్లయితే చట్టసభల్లో బీసీలకు ఎప్పుడో రిజర్వేషన్లు లభించేవని అభిప్రాయపడ్డారు. ఓబీసీ వర్గాల హక్కుల పరిరక్షణకు కులగణన అత్యవసరమని, కులగణన ద్వారా చారిత్రాత్మక అసమానతలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. జనగణనలో కులగణన చేపట్టి బీసీ కుటుంబాల సమగ్ర వివరాలను నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా బీసీలకు రాజకీయ అధికారం తప్పక సాధ్యమవుతుందని, ఎన్ని అడ్డంకులు వచ్చినా అధిగమిస్తామని నరేందర్ అన్నారు. ప్రస్తుతం కొన్ని వర్గాల ఆధిపత్యమే చట్టసభల్లో కొనసాగుతోందని, ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని విమర్శించారు. అన్ని కులాలు, అన్ని వర్గాలు తమ జనాభా నిష్పత్తి ప్రకారం చట్టసభల్లో ప్రాతినిధ్యం పొందేలా చట్టపరమైన మార్పులు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో సమాన ప్రాతినిధ్యం, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## నేడే శాఖాహార ర్యాలీ

-4 గంటల నుంచి దమ్మపేట శివాలయం వద్ద ర్యాలీ ప్రారంభం

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఏప్రిల్ 21)

మందలపల్లి పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ వారి ఆధ్వర్యంలో మందలపల్లి లోగల శ్రీ బాలాజీ పిరమిడ్ ధ్యాన మందిరం నందు ఏప్రిల్ 15 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు 7 రోజుల జ్ఞాన సప్తాహం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అని, కోటి పూజలకు, కోటి స్తోత్రములకు, కోటి జపాలకు సమానమైనది ధ్యానం అన్నారు. సర్వరోగ నివారిణి, సత్యజ్ఞాన ప్రసాదిని, సకల బోగకారిణి అని, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, నిత్య జాగరూకత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, బుద్ధిసూక్ష్మత, అంతర్గత పరివర్తన ద్వారా సరైన ఆధ్యాత్మిక అవగాహన, ఆత్మజ్ఞానం లభిస్తాయి అని తెలియజేశారు. ఏప్రిల్ 22వ తేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి దమ్మపేట శివాలయం వద్ద ప్రారంభం అయ్యే శాఖాహార ర్యాలీలో ప్రజలను పాల్గొనవల్సిందిగా నిర్వాహకులు వడ్లమూడి శ్రీనివాసరెడ్డి, శ్రీను, రజిని లు తెలియజేశారు. ర్యాలీ అనంతరం తెలంగాణ పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షులు భూపతిరాజు, ఉపాధ్యక్షులు హనుమంతరావు, జాతీయ శాకాహార మూమెంట్ ఫౌండర్ ఆచార్య శ్రీనివాస్ లచే జ్ఞాన సందేశాలు ఇవ్వబడతాయి అన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి






-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21

జిల్లాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఏటీఎంలు సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సుమారు 83,635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మొత్తం 168 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 56 కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరిందని, ముఖ్యంగా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లో అధికంగా ధాన్యం వచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం గ్రేడింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు . రైస్ మిల్లర్ల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించడంతో పాటు టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, కూలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని పిలుపునిచ్చారు. ధాన్యాన్ని తాలు, తడి లేకుండా శుభ్రంగా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ, మిల్లుల కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## విద్యార్థుల్లో సృజనాత్మక వెలికితీతకే పోటీలు





-పకడ్బందీగా సంక్షేమ వారోత్సవాలు అమలు
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, తెలంగాణ పత్రిక

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక వెలికితీతకే పోటీలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాల కింద తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పీఎం శ్రీ విద్యాలయంలో విద్యార్థులకు క్విజ్, డిబేట్, చిత్రలేఖనం తదితర పోటీలు మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా విద్యార్థుల పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి.. అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించారని, జూన్ 12 వ తేదీ వరకు 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇప్పటి దాకా చేసిన పనులు వివరిస్తూ.. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య పనులు, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరుగురు ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, అవగాహన కల్పించామని, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు అమలు, గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామని, డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించామని వివరించారు. సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కిచెన్, స్కూల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామని పేర్కొన్నారు. టాలెంట్ హంట్ లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి.. వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. అన్ని విద్యాలయాలకు కావాల్సిన మరమ్మత్తుల వివరాలు సేకరించి.. ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిందని, అన్ని విద్యాలయాల్లో కామన్ డైట్ మెనూ అమలు చేస్తుందని వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి పుస్తకాలతో పాటు దిన పత్రికలు, కథల పుస్తకాలు చదవాలని సూచించారు. ఆటలు లేదా ఏదైనా ఒక రంగంలో బాగా సాధన చేసి.. రాణించాలని పేర్కొన్నారు. పరిసరాల పై అవగాహన ఉండాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని సూచించారు. విలువైన సమయం వృథా చేయవద్దని వివరించారు. విద్యార్థులు అందరూ ఏ నేపథ్యం నుంచి వచ్చినా కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మంచి స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, గురుకులాల డీసీఓ థెరిస్సా, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సిలివేరి లావణ్య, ప్రిన్సిపాల్ బీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాయికోడ్ లో బసవ జయంతి వేడుకలు

తెలంగాణ దినపత్రిక జహీరాబాద్(ప్రతినిధి) ఏప్రిల్,21



కాయకవే కైలాస అన్న బసవేశ్వరుని జయంతి వేడుకలు రైకోడ్ మండలంలో వీరశైవ లింగాయత్ మండల అధ్యక్షులు పట్టొళ్ల సంగమేష్ పటేల్ ఆధ్వర్యంలో రైకోడ్ మండలంలోని వీరశైవ లింగాయత్ బంధువులందరీతో కలిసి సోమవారం బసవ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. బసవ జయంతి కార్యక్రమంలో భాగంగా నూతనంగా గెలిచిన వివిధ గ్రామాల సర్పంచులను, ఉప సర్పంచ్లను, మెంబర్లను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బసవేశ్వర చేసిన సేవలను చేసుకుంటూ ఆయన సమాజానికి చేసిన సేవలను 12వ శతాబ్దంలో బసవేశ్వరుడు సకల మత స్థాపకుడు, కుల మత భేదం లేకుండా అందరూ ఏకమత్యంగా ఉండాలని కృషి చేసిన వ్యక్తి బసవేశ్వరుడు, బాల్య వివాహాలు సతీసహగమనం ఆనాటి కాలంనాటిలోనే వ్యతిరేకించి పోరాడిన వ్యక్తి బసవేశ్వరుడు సమాజ అభ్యున్నతికి ఎంతగానో సేవలు చేసిన మహనీయుడు బసవేశ్వరుని సేవలను ఈ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధగ్రామాల పెద్దలు చిన్నలు, సర్పంచులు ఉప సర్పంచ్లు మెంబర్లు, వీరశైవ లింగాయత్ బంధువులు పాల్గొనడం జరిగింది.

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి





**-జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, తెలంగాణ పత్రిక**

జనగణన - 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ అండ్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆఖరి రోజు శిక్షణ కొనసాగుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని అధికారులు తెలిపారు. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల 26 వ తేదీన స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా చేసుకోవాలని ఆదేశించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఛార్జ్ అధికారులు మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మహేష్ కుమార్, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఇబ్బందులు రావద్దు





**-అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, రుద్రవరం ఇన్ టెక్ వెల్ పరిశీలన**


**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 21, తెలంగాణ పత్రిక**

వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల పరిధిలో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, రుద్రవరం లోని ఇన్ టెక్ వెల్ ను క్షేత్రస్థాయిలో మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంత్రాల మరమ్మత్తు ఉంటే త్వరితగతిన చేయించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో ప్రాజెక్ట్ లలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. పరిశీలనలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీర్లు అన్వర్, సుమలత, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరు మండలంలో పంచాయతీ కార్యదర్శి దుర్వ్యవహారం

**-జిల్లా అధికారుల ఆదేశాలకూ లెక్క చేయని వైఖరి, బాధితులకు న్యాయం ఎప్పుడు?**

**భిక్కనూరు ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**


Prajavani Acknowledgement Receipt



భిక్కనూరు మండల పరిధిలోని జంగంపల్లి గ్రామ పంచాయతీలో చోటుచేసుకున్న ఆస్తివివాదం ప్రస్తుతం పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి వ్యవహారశైలి, అతని నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం వంటి అంశాలు ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు సేవచేయాల్సిన బాధ్యతను పక్కనపెట్టి, తానే రాజు తానే మంత్రి అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడని బాధితులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. వివరాలకి వెళ్లితే పుల్లం వెంకయ్యకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వెంకయ్య పేరుమీద ఉన్న ఆస్తిని చట్టపరంగా ముగ్గురికీ సమానంగా పంచాల్సి ఉండగా, పంచాయతీ కార్యదర్శి మాత్రం అన్యాయంగా ఒక కుమారుడి పేరుకే ఆస్తి మార్పిడి చేసినట్లు బాధితులు వెల్లడించారు. ఇది కేవలం కుటుంబ వివాదం మాత్రమే కాకుండా, ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న లోపాలను బహిర్గతం చేస్తున్న సంఘటనగా మారింది. నాలుగు నెలల క్రితం ఈఅన్యాయం పై బాధితులు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడంతో, మండల అధికారి విచారణ చేపట్టారు. విచారణ అనంతరం ఆస్తిని ఒక్కరి పేరు మీద కాకుండా వెంకయ్య పేరుమీదే చేయాలి అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం, అయితే ఈ ఆదేశాలను కూడా పంచాయతీ కార్యదర్శి పూర్తిగా నిర్లక్ష్యం చేసి,"నా దగ్గర ఎవరి ఆదేశాలు పనికి రావు, నాకు నచ్చినట్టే చేస్తాను" అంటూ బాధితులను అవమానించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యవస్థలో పనిచేసే ఒక అధికారి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతంగా భావిస్తున్నారు. మండల స్థాయి అధికారుల ఆదేశాలను కూడా పట్టించుకోని ఈ కార్యదర్శి వ్యవహారం,జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలకూ లెక్క చేయడంలేదని గ్రామస్థులు అంటున్నారు. దీంతో ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తమవుతోంది. బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు ఇక బాధితులు న్యాయం కోసం మళ్లీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని వివరించి, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అదేవిధంగా, ఆస్తి మార్పిడి ప్రక్రియలో జరిగిన అక్రమాలపై వివరాలను తెలుసుకోవడానికి సమాచార హక్కు చట్టం కింద కూడా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈచర్యలు తీసుకోవడం ద్వారా నిజాలు వెలుగులోకి రావాలని వారు ఆశిస్తున్నారు. అయితే, ఈవ్యవహారంలో మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, మండల స్థాయి అధికారులు సైతం బాధితులకు మద్దతుగా నిలవాల్సిన సమయంలో, తప్పు చేసిన కార్యదర్శికి అనుకూలంగా మాట్లాడినట్లు ఆరోపణలు రావడం. ప్రజల కోసం పని చేయాల్సిన అధికారులు ఇలా వ్యవహరించడం ప్రభుత్వ యంత్రాంగంపై తీవ్ర అనుమానాలను కలిగిస్తోంది. జంగంపల్లి పంచాయతీ కార్యదర్శిపై గతంలోనూ పలు ఆరోపణలు ఉన్నాయని గ్రామస్థులు కొందరు చెబుతున్నారు. ఒక కార్యదర్శి తన పేరుమీద గ్రామ పంచాయతీ చెక్కులు తీసుకోవడం చట్ట విరుద్ధం అయినప్పటికీ, అలాంటి చర్యలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతని ప్రవర్తన కారణంగా కొంతకాలం బాధ్యతల నుంచి పక్కన పెట్టినట్లు గ్రామంలో చర్చ నడుస్తోంది. అయినప్పటికీ, ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల అతను మరింత దురుసుగా వ్యవహరిస్తున్నాడని ప్రజలు భావిస్తున్నారు. "ప్రజల సేవకులుగా ఉండాల్సిన వారు ప్రజలపై అధికార దుర్వినియోగం చేస్తే, సామాన్య ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?" అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. గ్రామీణ స్థాయిలో జరిగే ఇలాంటి అక్రమాలు పెద్ద ఎత్తున వెలుగులోకి రాకపోవడం వల్ల, బాధితులు న్యాయం కోసం ఎడతెగని పోరాటం చేయాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఈ సంఘటనతో మరోసారి గ్రామ పంచాయతీ వ్యవస్థలో పారదర్శకత అవసరం ఎంత కీలకమో స్పష్టమైంది. అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం, రాజకీయ ప్రభావం వంటి అంశాలు కలిసి ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు తక్షణ న్యాయం చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఇలాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతను గుర్తుంచుకుని పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జంగంపల్లి ఘటనపై తీసుకునే చర్యలు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేస్తాయా లేదా అన్నది ఇప్పుడు చూడాల్సి ఉంది.

# ప్రభుత్వ పాఠశాలలకు కొత్త శోభ

**-మండల విద్యాధికారి తనదైన శైలిలో విద్యా వ్యవస్థలో మార్పులు**

**భిక్కనూరు ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**





మండలంలోని దాదాపు 15 ప్రైమరీ పాఠశాలలకు కొత్తగా రంగులు వేస్తున్నామని మండల విద్యాధికారి రాజగంగారెడ్డి తెలిపారు, ఈ చర్యతో పాఠశాలలకు కొత్త శోభ రానుంది, పాఠశాలలను మరింత ఆకర్షణగా విద్యార్థులకు అనుకూలంగా మార్చడంపై ప్రభుత్వం,అధికారులు దృష్టి సారించారు, దీంతోపాటు మండల విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు మండల విద్యాధికారి రాజగంగారెడ్డి ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నారు, ఈ తనిఖీల ద్వారా ఉపాధ్యాయుల హాజరు విద్యాబోధన విధానం, పాఠశాల నిర్వహణ ఇతర సౌకర్యాలను పర్యవేక్షిస్తున్నారు, లోపాలను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేస్తూ రాజ్యాంగ రెడ్డి ఈ విధంగా మండలంలోని విద్య వ్యవస్థలో పలు మార్పులు తీసుకురావడం కూడా అభినందిస్తున్నారు, దీనివల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వడానికి వీలు పడుతుందని వారు ఆశిస్తున్నారు, ప్రజలకి విద్యను అందించడంలో భిక్కనూరు మండల అధికారులు సఫలం అవ్వాలని కోరుతున్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్షా సమావేశం

**-ఆర్డీవో కార్యాలయంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.**




**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో చేర్చడం, మరణించిన వారు,డూప్లికేట్ ఎంట్రీలను తొలగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఓటరు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, యువ ఓటర్లను ప్రోత్సహించాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చేలా కృషి చేయాలని జిల్లాలో 100 శాతం ఓటరు నమోదు కావాలని సంబంధిత అధికారులను బి ఎల్ వో లను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, బి ఎల్ వో లు, జి. పి వో లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి**

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్లీ**



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్21, తెలంగాణ పత్రిక**

రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం ప్రారంభించారు. ధాన్యం కుప్పలు, తేమ శాతం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, తహసీల్దార్ సుజాత తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


## ఉద్యమనేత, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ఘన సన్మానం

-ప్రజా ఉద్యమాలకు అంకితమైన ప్రజానాయకుడు
-శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్యంపై ఆరా తీసిన సిపిఐ శ్రేణులు
-సమ సమాజ స్థాపనకు కట్టుబాటు

కొత్తగూడెం, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక ఆర్‌సి):




ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న ఉద్యమనేత, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ సిపిఐ బృందం ఘన సన్మానం నిర్వహించింది. ఇటీవల మోకాలి శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న ఆయనను కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు, కవి, గాయకుడు తూముల శ్రీనివాస్ మాట్లాడుతూ, కూనంనేని సాంబశివరావు జీవితం ప్రజలకు అంకితమైన మహోన్నత ప్రస్థానమని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ హితమే లక్ష్యంగా ఆయన సాగించిన పోరాటాలు ఎంతో ప్రేరణాత్మకమని అన్నారు. ప్రజాక్షేత్రంలో ఆయన శత వసంతాలు ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమాజంలోని అసమానతలు, దోపిడీలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన ప్రజల కోసం నిలిచే నాయకుడిగా, సామాన్యుల గొంతుకగా నిలుస్తున్నారని తెలిపారు. ఇటువంటి నాయకులు సమాజానికి వెలుగునిచ్చే దీపస్తంభాలుగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య శ్రీనివాస్, రామవరం 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి మహమ్మద్ అంకుష్, మాజీ సర్పంచ్, సిపిఐ టౌన్ కార్యవర్గ సభ్యులు గుగులోత్ నగేష్, ఉపసర్పంచ్ సిగిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

-పాలకుర్తిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కీలక ముందడుగు

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి





యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కీలక ముందడుగు వేశారు. ఎన్నికల హామీల అమలులో భాగంగా స్వంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆమె శిక్షణను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు హాజరై ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకమైందని, గ్రామీణ యువత కూడా డిజిటల్ నైపుణ్యాలు అలవరుచుకుంటేనే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అన్నారు. అందుకే ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణలో భాగంగా ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం, ఎంఎస్ ఆఫీస్, ఇంటర్నెట్ వినియోగం, డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ దరఖాస్తులు, ఈ-గవర్నెన్స్ అంశాలపై ప్రాక్టికల్ బోధన అందించనున్నారు. అనుభవజ్ఞులైన ఇన్‌స్ట్రక్టర్లు శిక్షణ ఇస్తారని నిర్వాహకులు తెలిపారు. కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని, అవి ఉద్యోగావకాశాల సాధనలో దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ...ఎమ్మెల్యే చేపట్టిన ఈ కార్యక్రమం యువతకు ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిప్పాపూర్ గ్రామంలో ఊర పండగ వేడుకలు ఘనంగా ప్రారంభం

-ఈనెల 23 గురువారం నాడు ఊర పండగ

భిక్కనూరు ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో ఊరడమ్మా పండగ సందర్భంగా నేడు ముడుపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మహిళలు మంగళహారతులతో, పురుషులు భక్తిగీతాలతో ఊరడమ్మా ఆలయానికి చేరుకున్నారు. గ్రామ పెద్దలు యువకుల సమక్షంలో ముడుపు వేయడం జరిగింది. ఈసందర్భంగా గ్రామ శ్రేయస్సు, పంటల సమృద్ధి, ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఎక్కడ చూసినా పండగ సందడి కనిపించింది. చిన్నారులు, యువతులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని పండగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ఐక్యత,సాంప్రదాయాల పరిరక్షణ ప్రతిబింబించిందని గ్రామ పెద్దలు,సర్పంచ్ కుంట లింగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి భీమ్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిపై జీవన్ రెడ్డి నిప్పులు..కేసీఆర్ మాత్రమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21



జగిత్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ భవన్ లో పాత్రికేయ సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ పాలనే మేలు 'జగిత్యాలలో జరిగిన కేసీఆర్ బహిరంగ సభ తెలంగాణ ఉద్యమాన్ని తలపించింది. రెండుసార్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ దేశంలో తెలంగాణను మొదటి స్థానంలో నిలిపారు. కేసీఆర్ రైతులకు రైతుబంధు ఇచ్చి ఆదుకుంటే, రేవంత్ రెడ్డి మూడు పంటలకు రైతు భరోసా ఎగ్గొట్టారు. పంటల బీమా పథకం ఊసే లేదు. భూమి లేని వారికి ప్రోత్సాహకం ఇస్తామని మరిచారు' అని మండిపడ్డారు.సంక్షేమ పథకాలపై విమర్శలు కల్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదు. పెళ్లి నాటికి ఇవ్వాల్సినది ప్రసూతి నాటికి కూడా ఇవ్వడం లేదు. కేసీఆర్ కిట్ పేరు నచ్చకపోతే ఇందిరమ్మ పేరుతో అమలు చేయండి. రాష్ట్రం తన వంతు వాటా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వకపోవడంతో కేంద్ర నిధులు వెనక్కి మళ్లాయి అని ఆరోపించారు. మేడిగడ్డపైవివరణ మేడిగడ్డ కుంగిపోయి 30 నెలలు అయింది. రేవంత్ రెడ్డి ఇప్పుడు నిద్ర లేచినట్టు నటిస్తున్నాడు. మరమ్మతులు చేస్తే కేవలం 400 కోట్లు అవుతాయి. ఎండీఎస్ఏ నివేదిక ఇచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ మరమ్మతులు చేపట్టలేదు. కేసీఆర్‌ను దోషిగా చేయడం కోసం జాప్యం చేస్తున్నారు. తెలంగాణకు మేడిగడ్డ పునర్నిర్మాణం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుంది' అని స్పష్టం చేశారు. తన రాజకీయ జీవితం పై వివరణ 1981లో పంచాయతీ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైతే 13 మంది కాంగ్రెస్‌లో చేరితే నేను ఒక్కడినే పార్టీ మారలేదు. నాదెండ్ల భాస్కర్ రావును తొలగించడం సరికాదని ఇందిరాగాంధీ సైతం అండగా నిలిచింది. పదవులు నేను ఏనాడూ ఆశించలేదు. 20 నెలలు మానసిక క్షోభ అనుభవించిన తర్వాత కేసీఆర్ పెద్ద మనసుతో నన్ను అక్కున చేర్చుకున్నాడు. ప్రజా జీవితానికి నూతన అధ్యాయం ఆరంభమైంది అని తెలిపారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నాడంటే అది కేసీఆర్ పుణ్యమే. రేవంత్ రెడ్డి పోవాలి. కేసీఆర్ రావాలి అని ప్రజలు పాలన మార్పు కోరుతున్నారు. రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్ రోజు ఒకసారి రాజ్యాంగంలో పదో షెడ్యూలు చదువుకోవాలి. తెలంగాణ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి బీజేపీలో కలవాలి' అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతనాలు ఇస్తామన్నారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె ఎందుకు చేయబోతున్నారు? సింగరేణి బొగ్గుగని కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, హోంగార్డ్స్ అన్ని వర్గాల ప్రజలు అభద్రతలో ఉన్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ మాత్రమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష. కాంగ్రెస్‌లో ఎప్పుడూ ఏమైతదో తెలియదు. యావత్ తెలంగాణ సమాజం కేసీఆర్ మాటలు వినేందుకు టీవీల ముందు కూర్చున్నారు అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ, నేను బడిని గుడితో సమానంగా చూస్తా





-కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి కె ఎస్ ఎఫ్ చైర్ పర్సన్
-ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిందే వాళ్ల తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందే పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందే
-కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21

పేద విద్యార్థులు చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం(2025-2026) లో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 25000, 15000, 10000 నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, దంపతులు..ఈ కార్యక్రమాన్ని మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కలిసి ప్రారంభించారు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించి 24,50000 రూపాయల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది జులై 6న, 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15000, 10000, 7500 రూపాయల నగదు బహుమతిని 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు... అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు.. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో తమ పిల్లల్ని బాగా చదివించాలని ధైర్యం పెరిగింది.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,హామీ ఇచ్చారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మీ, మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు చెప్పిన మాటలకు మేము కూడా స్ఫూర్తి పొందుతున్నామని, ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు..2018 లో గడపగడప తిరిగి ఎంతో మంది సమస్యలు తెలుసుకున్నామని పది సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, మునుగోడు నియోజకవర్గం నాయకులందరూ మీ ప్రాంతంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని కోరారు... మా ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు... నాకంటే ఎక్కువ సమాజం కోసం పరితపిస్తుంది నా శ్రీమతి లక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమల మార్పులు తీసుకొస్తుంది. నాకంటే ఎక్కువగా సమాజం కోసం నా శ్రీమతి లక్ష్మీ పరితపిస్తుందని కరోనా కాలంలో ఐదు కోట్ల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకుల పంపిణీలో ఆమె కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు.. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను మనం ప్రోత్సహించాల్సిందేనని వాళ్ళ తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందేనని పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందేనని తీర్చి చెప్పారు. నేను బడిని గుడితో సమానంగా చూసే వ్యక్తిని అని మానవసేవే మాధవ సేవకు భావించి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు.. మునుగోడులో పదిమంది లక్షలు పదిమంది రాజగోపాల్ రెడ్డి గారు తయారవ్వాలని రాజగోపాల్ రెడ్డి ఒక్కడే అనుకుంటే కాదని ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో మీకు చేతనేంత సహాయం చేయాలని కోరారు.. విద్యా వైద్యం సమాజంలో రెండు కండ్ల లాంటివి అని ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా ఆ విషయాల కోసం సహాయం చేయాలన్నారు... పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అవసరమైతే బంగారం అమ్మి కూడా చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలని, డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా అనునిత్యం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు మార్గం వైపు వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు... మనకోసం మనం బ్రతకడంలో గొప్పేం లేదని మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న వారి కోసం బ్రతకడమే గొప్పతనం అని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారి కోసం ఎంతో కొంత సహాయపడాలని కోరారు..

## జనగణన ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకము

-కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 21 ఏప్రిల్

జనగణన ప్రక్రియకు ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకమని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. టేక్మల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సెన్సెస్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు ఫీల్డ్ సిబ్బందికి జనగణన ప్రక్రియ, నియమాలు, బాధ్యతలపై అవగాహన కల్పించడం, డేటా సేకరణను సక్రమంగా నిర్వహించడం దీని లక్ష్యం గా పేర్కొన్నారు జన గణనలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పాత్ర కీలకమని, 34 పాయింట్లను జాగ్రత్తగా అధ్యయనం చేయాలని కలెక్టర్ సూచించారు. సందేహాలుంటే అడగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పాఠశాల విద్యార్థులలో ప్రతిభ,సృజనాత్మకతలను వెలికి తీయాలి





**-విద్యతోపాటు సామాజిక అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 21 ఏప్రిల్

విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కల్పించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రెండవ రోజు టేక్మాల్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ లో ఎంపీడీవో ఎంఈఓ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలోని స్టోర్ గది కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రతిభను సృజనాత్మకతలను వెలికి తీయడం మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలు వివిధ సబ్జెక్టులలో జ్ఞానాన్ని మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని పరీక్షించడం కోసం క్విజ్ పోటీలు, బాలల హక్కుల, కార్యక్రమాలు, బాలల హక్కులు, విద్య మరియు ఆరోగ్య అవగాహనపై వీధి నాటకాలు, సామాజిక న్యాయం, విద్య మరియు పర్యావరణం - ఆంగ్లంలో మరియు తెలుగులో చర్చ ప్రసంగాలు సామాజిక న్యాయ, ప్రకృతి మరియు సంస్కృతి అంశాలపై సృజనాత్మక వ్యక్తీకరణ పై డ్రాయింగ్, పెయింటింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియా యాయుద్దీన్, పంచాయితీ సెక్రెటరీ రాకేష్ , తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి చెందుతారు

**-సాంప్రదాయ పంటలు తగ్గించి కూరగాయల వైపు దృష్టి సారించాలి**
**-కూరగాయల పంటలకు సబ్సిడీలు అందిస్తున్న ప్రభుత్వం**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 21 ఏప్రిల్





సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు పొందవచ్చునని, రైతులు సాంప్రదాయ పంటల నుండి లాభసాటి కూరగాయల సాగు వైపు మళ్లడం ద్వారా ఆర్థికాభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.సాంప్రదాయ పంటలు తగ్గించి కూరగాయల వైపు దృష్టి సారించాలని కోరారు.కూరగాయల పంటలకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తుందన్నారు మంగళవారం టేక్మాల్ మండలం చంద్రు తండాలో కలెక్టర్ పర్యటించారు . 256 మంది రైతులు పండిస్తున్న లాభసాటి కూరగాయల సాగును పరిశీలించి. రైతులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తారని రైతే దేశానికి వెన్నుముక అనే నినాదానికి నిదర్శనంగా చంద్రు తండా నిలుస్తుంది అన్నారు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతూ లాభసాటి కూరగాయల పెంపకంతో కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ సేంద్రీయ ఎరువులతో పెంచడంతోపాటు, తోటలు కూడా ఎంతో ఆరోగ్యవంతంగా పెరగడం నాణ్యత గల కూరగాయలు రైతులే స్వయంగా మార్కెట్కు తీసుకుని వెళ్లి వ్యాపారం నిర్వహించుకుని లాభాలు పొందుతున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీ రూపంలో (స్ప్రింక్లర్స్ అందించడం జరిగిందని అదేవిధంగా వ్యవసాయ అధికారులు రైతులకు కూరగాయల సాగుకు సంబంధించిన మెలకువలు అందించడం ద్వారా ఆర్థిక చేయూత కలుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. వ్యవసాయ రంగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అడుగులు వేస్తూ, సంప్రదాయ మూస పద్ధతులకు స్వస్తి పలుకుతున్న రైతులు ఇప్పుడు లాభాల బాట పడుతున్నారని,ఎంతోమంది రైతులు సాగును లాభసాటి వ్యాపారం గామలు చుకుంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పంటలను పండించే విధంగా అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచి స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈఓ వినోద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పట్టణంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్





మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 21:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ - బాలకృష్ణ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష - నవీన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల దృష్ట్యా బాటసారులు సామాన్య ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. సామాజిక బాధ్యతగా బిఎల్ఆర్ బ్రదర్స్ చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ?ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు ఈ చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని పట్టణానికి అవసరాల కొరకు వచ్చే ప్రజలకు త్రాగునీటిని అందిస్తామని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సగర భగీరథ మహర్షి జయంతిని విజయవంతం చేయాలి

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 21( తెలంగాణ పత్రిక).



సగర భగీరథ మహర్షి జయంతిని విజయవంతం చేయాలని సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర కోరారు. ఈ మేరకు కరీంనగర్‌లో కలిసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ చిత్రామిశ్రాను కలిసి వినతిపత్రం అందజేయడంతో పాటు అన్ని గ్రామాల్లో వాల్‌పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల23న సగర భగీరథ మహర్షి జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్పవిషయమన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించి కార్యక్రమానికి సగర బంధువులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు. మహనీయుని జయంతి సందర్భంగా కుల బంధువులు, సామాజిక సేవా కార్యకర్తలు, బహుజనులకు సత్కారం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కలెక్టరేట్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్, సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర, జిల్లా, రాష్ట్ర నాయకులు, గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, సగర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పట్టించుకోకపోతే గుణపాఠం తప్పదు: సిఐటియు హెచ్చరిక



తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 21

దమ్మపేట :- రాష్ట్రంలో కార్మిక ఉద్యోగ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం సిఐటియు మండల కమిటీ సమావేశం సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ తమకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని నిన్న విద్యుత్ కార్మికులు సమ్మె నిర్వహిస్తే రేపు ఆర్టీసీ కార్మికుల కూడా సమ్మెబాట పట్టుకున్నారని అన్నారు. ఇప్పటికే నెల నెల వేతనాలు అంద లేదని స్కీం వర్కర్లు మున్సిపల్ కార్మికులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలే శరణమని ఒక్కొక్క రంగం సమ్మె బాట పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం లాగానే ఉద్యోగ కార్మికులు సమస్యల పట్ల పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తే కార్మిక ఉద్యోగ వర్గాలు తగిన సమయంలోరేవంత్ సర్కారు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు కవులూరి రామకృష్ణ ఈశ్వరమ్మ రాములమ్మ విజయలక్ష్మి యశోద తదితరులు పాల్గొన్నారు.

# పిండి వెంకట్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు. జూలకంటి రంగారెడ్డి



మాడుగులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 21:(తెలంగాణ పత్రిక):-

మాడుగుల పల్లి మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన పిండి వెంకట్ రెడ్డి (90) యుక్త వయసు కానుంచి కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని సేవ చేసినాడు. ఎన్ని కష్టాలు వచ్చినా, ఎంతో నష్టపోయిన, రకరకాల రాజకీయ సమీకరణాలు జరుగుతున్న కూడా పార్టీని వీడకుండా పార్టీ కోసమే పనిచేసిన నాయకుడు నిరాడంబరుడు నిస్వార్థపరుడు అనునిత్యం పార్టీ ఎదుగుదల కోసం పనిచేసిన మహా నాయకుడు పాములపాడు గ్రామంలో యాతం పాపి రెడ్డి తరువాత తన వార వారసుడిగా పిండి వెంకట్రెడ్డి పార్టీని నిలబెట్టడం జరిగింది. గ్రామాలలో ఇప్పటికీ ఇలాంటివి నీస్వార్థ నాయకులు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ బ్రతికే ఉంటుంది ఎంతో మంది పాలకవర్గాలు మారిన పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పనిచేస్తూ ఉంది అని అన్నారు. అలాగే వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి సిపిఎం రాష్ట్ర కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, డబ్బికారు మల్లేశం, పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రెముడాల పరుశరాములు, పార్టీ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల నాగమణి, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, శ్రీకర్, శాఖ కార్యదర్శి చింతచర్ల శ్రీను, నాయకులు అలుగుబిల్లి వెంకటరెడ్డి, బంటు రామచంద్ర చింతచెర్ల, లింగయ్య, గండ మల్ల పరుశరాములు, రొయ్య బిక్షం, ఎల్లుట్ల వెంకటయ్య, అంతటి మంగమ్మ, కోదాడ సోమయ్య, కుటుంబ సభ్యులు పిండి ఇందిర, అరుణ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం

**-సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా అధిక దిగుబడులు**

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కృషి విజ్ఞాన కేంద్రం కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన శాస్త్రవేత్తలు మండల పరిధి మానేపల్లి గ్రామంలో మంగళవారం శాస్త్రవేత్త ప్రతాపరెడ్డి సమతుల్య ఎరువుల వినియోగం పైన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పంటలకు అవసరమైన అన్ని పోషకాలు సరైన మోతాదుల్లో సరైన సమయంలో సరైన విధానంలో ఇవ్వడమే ఎరువుల వినియోగం అని రైతులకు సూచించారు. వరి పంటలో మంచి దిగుబడి రావాలంటే ఎన్ పి కే (నైట్రోజన్ ఫాస్ఫరస్ పోటాస్) తో పాటు సూక్ష్మ పోషకాలు కూడా సరైన మోతాదుల్లో ఇవ్వాలని సూచించారు. ఒకే ఎరువు ఎక్కువగా వేస్తే మొక్క పెరుగుతుంది కానీ దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని తెలియజేశారు. నైట్రోజన్‌అ మొక్క పెరుగుదల ఆకుల పచ్చదనం కోసం మాత్రమే అవసరపడుతుందని సూచించారు. ఒకే రకం ఎరువు వేస్తే మొక్క పెరుగుతుంది కానీ దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందని సూచించారు. ఎక్కువ ఇస్తే మొక్కలు ఎక్కువ పెరిగి పడిపోయి తెగుళ్లు సోకే అవకాశం ఉందన్నారు. ఫాస్ఫరస్‌జూ వలన వేర్లు బలంగా పెరగడానికి తొందరగా మొక్క ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పోటాస్‌ఎ ఎరువు వలన గింజ పొల్లు పోకుండా గట్టిపడి బరువు పెరగడానికి వ్యాధి నిరోధక శక్తి తట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తదితర ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ చంద్రవేణి సర్పంచ్ సోమప్ప రైతులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఒక వరం సీఎం రిలీఫ్ ఫండ్

**-మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



చండూరు ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక)

చండూరు మున్సిపాలిటీ కి చెందిన మహమ్మద్ నజీర్ కుమార్తె అయానా ఆరోగ్యం బాగాలేదని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ద్వారా తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు 2,50,000 రూపాయల ఎల్ఓసిని మంగళవారం నాడు మునుగోడు క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కొన్ని లక్షల మందికి ప్రాణాలు కాపాడుతుందని, పేద ప్రజలకు ఇది ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రతిష్ట కోసం విరాళం

ఇల్లంతకుంట 21 ఏప్రిల్ తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం గౌడ సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు విరాళాలు అందించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం వెల్జిపూర్ గ్రామానికి బండారి శ్రీనివాస్, వంగ జ్ఞానేశ్వర్‌లతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా వెల్జిపూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు విగ్రహ ఏర్పాటు కోసం 10,116 విరాళంగా అందజేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ.. విరాళాలు త్వరగా జమైతే మరో 15 రోజుల్లో విగ్రహ కోసం వెళ్తామని వెల్లడించారు. మే 20వ తేదీలోపు విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## రహదారులపై వరి ధాన్యం అరబెట్టడం ప్రమాదకరం

**-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

మెదక్, (తెలంగాణ పత్రిక) 21ఏప్రిల్





రహదారులపై వరి ధాన్యం అరబెట్టడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశముందని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. కొంతమంది రైతులు ధాన్యాన్ని రోడ్లపై అరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలకు దారితీస్తోందని తెలిపారు. ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, బ్లాక్ పాలిథిన్ కవర్లతో కప్పడం వలన ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు అవి గమనించలేక ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని వెల్లడించారు. రహదారులపై ధాన్యం అరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పుగా మారుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రైతులు రహదారులను వినియోగించకుండా, గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని ఆయన సూచించారు. రోడ్డు భద్రతపై అప్రమత్తతతో వ్యవహరించడం ద్వారా ఇలాంటి ఘటనలను నివారించవచ్చని తెలిపారు.

## భిక్కనూరు రైతు వేదికలో కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ

భిక్కనూరుఏప్రిల్21(తెలంగాణ పత్రిక మండళ)



మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి పాల్గొని, మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు 77 చెక్కులు పంపిణీ చేశారు, ఈసందర్భంగా ఎమ్మెల్యే కె.వి.ఆర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తుందన్నారు,ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలకు సహాయం చేయడం మంచి పరిమాణం అన్నారు, ఈసందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈసహాయం తమ కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆనందం వ్యక్తపరిచారు,ఈ క్రమంలో భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,మండల రెవెన్యూ అధికారి సునీత,మండల పరిషత్ అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, పశువైద్యాధికారి దేవేందర్, బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్,తిరుమలేష్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త బొగ్గు అమ్మకం విధానం లోనూ ప్రభుత్వ సంస్థలు సత్తా చాటాలి









**-కోల్ ఎక్స్ఛేంజ్ అమ్మకం విధానంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ తక్కువ ధరకు బొగ్గు విక్రయించి మార్కెట్లో నిలదొక్కుకోవాలి.**

**-కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సూచనలు.**

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21

భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని, సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని, నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్త ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా నేషనల్ కోల్ ఎక్స్ఛేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని, కనుక ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి బొగ్గు నాణ్యతా పాటించడం అత్యవసరమన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తద్వారా తమ బొగ్గు మార్కెట్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి పై కూడా సమీక్షిస్తూ నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మడానికి కృషి చేయాలని అలాగే కొత్త గనులను చేపడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సింగరేణి తరపున సమీక్షలో పాల్గొన్న సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ గనుల ప్రారంభానికి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇల్లందులోని జేకే ఓసీ, మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్, రామగుండం ఓపెన్ కాస్ట్ 1ఫేజ్ 3, గోలేటి ఓసీ, ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయన్నారు. వీటికి అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు అవసరమై ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు మరింత నాణ్యమైన బొగ్గును అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎండాకాలం బొగ్గు నిల్వలు లేకుండా రవాణా పెంచుతున్నట్లు వివరించారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ( సీఏ) భూమి అందుబాటులో లేనందున, సింగరేణిలో కొత్తగనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా సింగరేణి సంస్థకు సీపీఎస్యూ హోదా అవసరమై ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్) , కె.వేంకటేశ్వర్లు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), తిరుమలరావు (ఈ అండ్ ఎం), ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం(కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 140వ "మేడే" దినోత్సవాన్ని బహుజన కార్మిక ఐక్యత వారోత్సవాలుగా జరపాలి

**-బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు,దండి వెంకట్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు పిలుపు**

కామారెడ్డి, ఏప్రిల్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను బహుజన కార్మిక ఐక్యత వారోత్సవాలుగా నిర్వహించాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాల సమాఖ్య (బిఎల్ టీయూ)రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు పిలుపునిచ్చారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ BLTU జిల్లా కార్యాలయం లో బిఎల్ టీయూ బిఎల్ టీయూ ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర జరిగింది ఈ కమిటి సమావేశంలో దండి వెంకట్ మాట్లాడుతూ 1886 లో అమెరికా చికాగో నగరంలోని హేమార్కెట్ లో కనీస వేతనాలు, చట్టబద్ధమైన 8 గంటల పని విధానం కోసం జరిగిన కార్మికుల సమావేశంపై అమెరికా ముష్కర పోలిస్ ముకలు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు మృతి చెందగా అనేక మంది గాయపడ్డారని, ఉద్యమానికి నాయకత్వం వహించిన నాలుగురు నాయకులను ఉరి తీశారని తెలిపారు. అమెరికా చికాగో కార్మిక పోరాటానికి రెండు సంవత్సరాల ముందుగానే 1884లో భారతదేశంలో బొంబాయి కేంద్రంగా భారత కార్మికోద్య నిర్మాత కామ్రేడ్ నారాయణ మేఘాజీ లోఖాండే 8 గంటల పని దినాల కోసం, కనీస వేతనాల పెంపుకు ఈరోజు కార్మిక వర్గం అనుభవిస్తున్న ఆదివారం సెలవు దినాలు నారాయణ మేఘాజీ లోఖాండే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 8 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమ ఫలితంగా విజయం సాధించిన ఘనత నారాయణ మేఘాజీ లోఖాండేదే అని చెప్పారు. బిఎల్ టీయూ అంతర్జాతీయ దృక్పథంతో పాటు దేశీయ బహుజన శ్రామిక వర్గ తత్వంతో పోరాడుతుందని వెల్లడించారు. బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధి రాములు మాట్లాడుతూ మేడే వారోత్సవాలు మే 1నుండి 2026 8 వరకు నిర్వహిస్తామని చెప్పారు. మే 2న సిద్ది పేట్, మే 3న కామారెడ్డి, మే 10న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో "మేడే" అమరవీరుల స్ఫూర్తి సభలు జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత,రాష్ట్ర నాయకులు, రాష్ట్ర నాయకులు తలారి ప్రవీణ్, బిఎల్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు యాటల అనిల్ కుమార్, జిల్లా నాయకులు గంగా శంకర్, నవీన్, రాష్ట్ర కమిటి నాయకులు వడ్ల సాయి కృష్ణ, ప్రసాద్,తల్లారే సంజయ్,పోశెట్టి, రాధా మిగిలిన రాష్ట్ర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదాతలకు హెల్మెట్ లను అందజేసిన కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి

కామారెడ్డి , ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు మంగళవారం కామారెడ్డి సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి నాగరాణి హెల్మెట్ల ను,ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ రక్తదాతలు ప్రాణదాత లేని, మహనీయుల జయంతుల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, సామాజిక సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. హెల్మెట్ ను ధరించి వాహనాలను నడపాలని, నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఐవిఎఫ్, కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్,ప్రధాన కార్యదర్శి ఎర్రం విజయ్ కుమార్,యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్, కొమిరిశెట్టి గంగ రాజం,అర్వపల్లి రమేష్,కూర దిగంబర్, తాటిపాముల సుధాకర్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల నుపంపిణీ చేసిన కామారెడ్డిఎమ్మెల్యే

కామారెడ్డి, ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల్లో, జిల్లా కేంద్రంలోని పట్టణ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రాల్లోని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆయన పాల్గొని లబ్ధిదారులకు నేరుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. రైతు వేదికల వేదికగా రైతుల సంక్షేమంతో పాటు, ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. తమ కష్టకాలంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం పట్ల లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా వావిలీల సత్యనారాయణ నియామకం

కరీంనగర్/ వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 21 ( తెలంగాణ పత్రిక ).



జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. వీణవంక మండలం, కిష్టంపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వావిలీల సత్యనారాయణ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ వర్గాలు ఉత్తర్వులు జారీ చేశాయి.?దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఈ బాధ్యతను అప్పగించింది.?కృతజ్ఞతలు తెలిపిన సత్యనారాయణ తన నియామకం పట్ల వావిలీల సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు?జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి,?రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి, పొన్నం ప్రభాకర్ కి,?కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి,?హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..?"పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతానన్నారు. వావిలీల సత్యనారాయణ నియామకం పట్ల వీణవంక మండల నాయకులు, హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తలు మరియు జిల్లా ముఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొడుకుతో కలిసి భర్తను హత్య చేసిన భార్య

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 21:(తెలంగాణ పత్రిక)



కుటుంబ కలహాలతో భార్య కొడుకుతో కలిసి భర్తను హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లి తండాలో చోటు చేసుకుంది.ఏఎస్సై తుక్కయ్య కథనం ప్రకారం వివరాలు...పొడ్చన్ పల్లి తండాకు చెందిన మాలోత్ కిషన్(60) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.తరచూ మద్యం సేవించి ఇంటికి వస్తున్నాడు.మద్యం మత్తులో తరచూ ఇంట్లో గొడవలు చోటు చేసుకుంటున్నాయి.సోమవారం రాత్రి సమయంలో కిషన్ మద్యం సేవించి ఇంటికి వచ్చాడు.ఇంట్లో ఉన్న భార్య మాలి, కొడుకు వినోద్ తో గొడవ చోటు చేసుకుంది.కిషన్ ను అంతమోదిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని భార్య మాలి, కొడుకు వినోద్ లు ఈ క్రమంలో భార్య మాలి, కొడుకు వినోద్ లు కిషన్ ను కింద పడేసి చేతులతో బాగా కొట్టారు.మాలి కిషన్ కాళ్లు గట్టిగా పట్టుకోగా వినోద్ కిషన్ గొంతు నొక్కి హత్య చేసి ఇంటి ముందున్న నీటి తొట్టిలో పడేశారు.కొంత సేపటికి అటుగా వెళ్లిన స్థానికులు నీటి తొట్టిలో పడి ఉన్న కిషన్ ను గమనించి బంధువులకు, పోలీసులకు సమాచారం అందించారు. కిషన్ మృతి పట్ల అనుమానం రావడంతో మాలి, వినోద్ లను నిలదీయగా హత్య చేసిన విషయం తెలిసింది.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా హాస్పిటల్ కు తరలించారు. మృతుడి కూతురు లీలావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

## సినీనటుడు ప్రకాష్ రాజ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన హిందూ ఉత్సవ సమితి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21,(తెలంగాణ పత్రిక)

హిందూ దేవుళ్ళ పై అనుచిత వాక్యలు చేసిన సినీనటుడు ప్రకాష్ రాజ్ ని వెంటనే అరెస్ట్ చేసి సినిమా ఇండస్ట్రీ నుండి బహిష్క రించాలని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ముఖరం చౌరస్తా లో ప్రకాష్ రాజ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి నాయకులు కర్ణకంటి రవీందర్ మాట్లాడుతూ ఇక ముందు హిందూ దేవుళ్ళ పై హిందువులపై వ్యాంగంగా మాట్లాడిన, యావత్ హిందూ సమాజం కలిసికట్టుగా ప్రతి దాడులు చేయడానికి కూడ వెనుకాడ బోమని హెచ్చరించారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందువులు అంతా ఐక్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ముస్త్యాల కృష్ణ,జూగేల్ వ్యాస్, ఇరుకుల్లా శ్రీనివాస్,రామగిరి శ్రీనివాస్,తోట తిరుపతి,సుదీర్,ఆకుల సంతోష్, అమిత్ కృష్ణ,మణికంఠ,హరి ప్రసాద్, రాకేష్ రెన్వా, అమిరి శెట్టి రాజు, రెడ్డిమల్ల అశోక్,మల్క ప్రతాప్, తోట కార్తీక్, సాయి, శ్రీపతి సదయ్య,జిల్లా సంజీవ్, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## అధిక సంఖ్యలో కూలీలు పనులు చేయించాలి

-మెదక్ జిల్లా డిఆర్డివో శ్రీనివాస రావు



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21

చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో ఉపాధి హామీ పనులను మెదక్ జిల్లా డీఆర్డీవో శ్రీనివాసరావు ఆకస్మికంగా సందర్శించి కూలీ పనులు చేస్తున్న ప్రదేశం వద్దకు వెళ్లి పరిశీలించారు. కూలీ పనులు చేస్తున్న కూలీలను ఉదయం పూటనే పనులు చేయాలని, మళ్లీ సాయంత్రం పనులు చేయాలని సూచించారు. ఉపాధి కూలీలతో పనుల విషయంలో మాట్లాడారు. పనులు చేస్తున్న ప్రదేశంలో కూలీలకు కనీస వసతులు కల్పించాలని టిఏలు గోపాల్ సంపత్ కు సూచించారు. పని ప్రదేశంలో త్రాగునీరు తప్పనిసరిని ప్రధమ చికిత్స కిట్టు తప్పనిసరనితెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనురాధ సంపత్ పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..... ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 21:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వేములపల్లి మరియు మాడ్గులపల్లి మండలాలకు చెందిన 60 మంది లబ్ధి దారులకు 60లక్షల 6వేల 960 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదిగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కలగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సహాయం అందిస్తోందని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందజేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ముందు గల ముండ్లపదల తొలగించాలని సర్పంచ్ కి వినతి

కామారెడ్డి,ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దొమకొండ మండల కేంద్రంలో ముందు ఉన్న ఆనంద భవనం ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు తొలగించి భద్రతా చర్యలు తీసుకోవలెనని వినతి.తమరితో మానవి జేయునది ఏమనగా, దొమకొండ శాఖ గ్రంథాలయం ముందు గల గడికోటకు సంబంధించిన ఆనంద భవనం ప్రాంగణం ప్రస్తుతం నిర్లక్ష్యంగా ఉండుట వలన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు మరియు ఇతర పెద్ద పెద్ద మొక్కలు విస్తారంగా పెరిగి ఉన్నాయి. అదేవిధంగా, ఆ ప్రదేశంలో పుట్టలు కూడా ఏర్పడి ఉన్నాయి. ఈ పరిస్థితుల కారణంగా విషపూరిత పాములు మరియు ఇతర ప్రమాదకర జంతువులు ఆ ప్రదేశంలో నివాసం ఏర్పరచుకుని, తరచూ గ్రంథాలయం వైపు వస్తున్నాయి. దీని వలన గ్రంథాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పాఠకులు భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మరియు మహిళలు తీవ్ర అసౌకర్యాన్ని, భయాన్ని అనుభవిస్తున్నారు.

గ్రంథాలయం అనేది విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణంలో

చదువుకునే స్థలం కావాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల వలన వారి చదువుపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఏ సమయంలోనైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున ఇది అత్యంత గంభీరమైన సమస్యగా మారింది. అందువల్ల, దయచేసి వెంటనే చర్యలు తీసుకుని: ఆనంద భవనం ప్రాంగణాన్ని పూర్తిగా శు భ్రపరచించడం, పెరిగిన పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లు తొలగించడం, పుట్టలను తొలగించి స్థలాన్ని సురక్షితంగా మార్చుడం, అవసరమైతే చుట్టూ పరహారి గోడ లేదా రక్షణ చర్యలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము. మీరు ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి త్వరితగతిన చర్యలు తీసుకుని గ్రంథాలయ పాఠకుల భద్రతను కాపాడగలరని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాముని కోరారు. అనంతరం సర్పంచ్ ఐరన్ నర్సయ్యను శాలువాతో సన్మానం చేశారు. వారి వెంట దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, యువతపాల్గొన్నారు.

## మిర్యాలగూడ మండలంలో వివిధ గ్రామాలలో విద్యుత్ కోత

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 21:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో రేపు బుధవారం విద్యుత్ కోత విధించనున్నట్లు రూరల్ ఏఈ అమర్ సింగ్ తెలిపారు. 22 ఏప్రిల్ 2026 బుధ వారం నాడు మిర్యాలగూడ మండలం, టీక్య తండ లో ఉన్న 220కేవీ సబ్ స్టేషన్ నందు మరమ్మతు పనులు చేయుచున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయున్నట్లు తెలిపారు. వెంకటాద్రి పాలెం, ఇండస్ట్రియల్ ఏరియా, శ్రీనివాసనగర్, దుబ్బ తండ, తుంగపాడు , నల్లగట్టు తండ, లావుడి తండ, సామ్యగానీ తండ, టీక్య తండ, కేశవానగర్ కాలనీ, కొత్తూరు, భాగ్య గోపా సముద్రం తండ, మరియు నందిపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న నందిపాడు, రవీంద్ర నగర్, ఐలపురశీ, చిల్లాపురం, ట్యాంక్ తండ, కుంట కింది తండ, కొక్య తండ, మైసమ్మ తండ తది తర గ్రామాలకు ఉదయం 07.00 గంటల నుండి 10.30 గంటల వరకు కరెంట్ సప్లయ్ నిలిపివేయబడును కావున దయచేసి ఆయా గ్రామాల గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరుతున్నాము.

## వివోఏ ల సమస్యలపై రాజీలేని పోరాటం వివోఏ జేఏసీ జిల్లా అధ్యక్షులు శరత్ కుమార్ కేతావత్



మాడ్గులపల్లి //నల్గొండ //ఏప్రిల్ 21:(తెలంగాణ పత్రిక):-

వేములపల్లి మాడ్గులపల్లి మండల కేంద్రంలో వివోఏ ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి నల్లగొండ జిల్లా వివోఏ అధ్యక్షులు కేతావత్ శరత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివోఏల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 1. వివో ఏలకు 20వేల కనీస వేతనం ప్రకటించాలని.2 సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని.3 గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని. 4అర్హులైన వివోఏ లకు సీసీలుగా పదోన్నతీ కల్పించాలని 5. భీమా సౌకర్యాలు కల్పించాలని.6 ట్యాబ్ సౌకర్యం కల్పించాలని 7. హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని ఆయన అన్నారు. వివోఏ ల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 18వేల మంది వివోఎ లతో ఆందోళన కార్యక్రమం చేస్తామని, సమ్మెకు కూడా వెనకాడమని ఆయన అన్నారు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అధికారులు వోల్ వివోఎ లను ఒత్తిడికి గురి చేస్తా ఉన్నారని అకారణంగా వివోఏ లను తొలగించే కార్యక్రమం చేస్తా ఉన్నారని, ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులపై వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే త్వరలోనే డిఆర్డివో కార్యాలయం ఎదుటజిల్లా కేంద్రంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జెఏసి జిల్లా నాయకులు ముని నాయక్, దానయ్య, మండల అధ్యక్షురాలు సువార్త, రాణి, రూప, స్వప్న, సోమమ్మ, ధనలక్ష్మి , సోమమ్మ, పద్మ, పార్వతమ్మ, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన దాన్యంను పరిశీలిస్తున్న తహసిల్దార్ మాలతీ



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21

చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి లోని కొనుగోలు కేంద్రాన్ని తాహసి ల్దార్ మాలతీ మంగళవారం సందర్శించారు. ఆదివారం అకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం తాహ సిల్దార్ మాలతీ మాట్లాడుతూ, మండలంలో కామారం గ్రామంలో 15 మంది రైతులకు సంబంధించిన వరి పంట నష్టం వాటిల్లిందని తమకు సమాచారం అందిందన్నారు. వ్యవసాయ అధికారి తన సిబ్బందితో క్షేత్రస్థాయిలో వెళ్లి పంటలను పరిశీలించి పై అధికారులకు నివేదిక అందిస్తున్నట్లు తెలిపారు. కాగా మరో రెండు రోజులు వర్షాలు ఉన్నందున రైతులు ధాన్యంపై టార్పిన్ కప్పాలని సూచించారు. వరి ధాన్యం ఆరబోసి తేమశాతం లేకుండా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు.

## సంక్షేమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు




మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శంకరంపేట రా నందు కాంప్లెక్స్ స్థాయి క్విజ్ కార్యక్రమం కాంప్లెక్స్ పరిధిలోని 5వ తరగతి చదువుతున్న 10 పాఠశాలల విద్యార్థులకు క్విజ్ కార్యక్రమం అత్యంత ఆసక్తిగా నిర్వహించడం జరిగింది.ఈ క్విజ్ కార్యక్రమంలో పరిసరాల విజ్ఞానం, గణితం అనే విషయాలపై విద్యార్థులకు ప్రశ్నించి వారి యొక్క స్థాయిని తెలుసుకోవడం జరిగింది. ప్రతి నెల ఇదేవిధంగా విద్యార్థుల్లో పోటీ తత్వం మరియు విషయ అవగాహన పెంచుకోవడం కోసం ఆరోగ్య కరమైన వాతావరణం లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించుటకు నిర్ణయించనైనది. విద్యార్థులు అందరూ క్విజ్ కార్యక్రమంలో పాల్గొని పోటాపోటీగా జవాబులు చెప్పి కార్యక్రమ వాతావరణశీ ఆసక్తికరం చేయడం జరిగింది. పోటీలో పాల్గొన్న విద్యార్థుల్లో ప్రాథమిక పాఠశాల శంకరంపేట రా విద్యార్థులు ప్రథమ స్థానం పొందగా శంకరంపేట మండలం వీరూా మల్లుపల్లి విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని పొందడంజరిగింది.విద్యార్థులు ఉపాధ్యా యులందరికీ మధ్యాహ్న భోజనాన్ని అందించడం తోపాటు ప్రతిపాఠశాలలో సంగ్రహణాత్మ కమూల్యాంకనం లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతిని అందజేయడం జరిగింది. మరింత పట్టుదలతో రాబోయే కార్యక్రమాల్లో పాల్గొనాలని మండల విద్యాశాఖ అధికారి దీప్లా రాథోడ్ విద్యార్థులకు సూచన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విఠలాపూర్ లో ఉచిత ట్రాక్టర్ సర్వీస్ క్యాంపు విజయవంతం

– 50 టాక్టర్లకు కపిశ్వరా షోరూం ఆధ్వర్యంలో ఉచిత సేవలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):

ఎస్కార్ట్ కంపెనీ కపిస్వర పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూమ్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో చిన్నకోడూరు మండలం విఠలాపూర్ గ్రామంలో మంగళవారం ఉచిత ట్రాక్టర్ సర్వీస్ క్యాంపు నిర్వహించారు. 50 ట్రాక్టర్లకు మైనర్ రిపేర్లతోపాటు ఆయిల్ సర్వీసింగ్, గేర్ ఆయిల్, ఫుల్ గ్రీసింగ్ లాంటి సేవలు ఉచితంగా అందించారు. గ్రామ సర్పంచ్ నాగరాణి, ఉప సర్పంచ్ యాదవ రెడ్డి సమక్షంలో కపిస్వర ట్రాక్టర్ షోరూమ్ వారు కంపెనీ నూతనంగా ఆధునిక హక్కులతో దీటుగా ప్రవేశపెట్టిన డిజిట్రాక్ ట్రాక్టర్ ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షోరూం డీలర్లు మాట్లాడుతూ క్యాంపు విజయవంతం చేసిన రైతులకు, ట్రాక్టర్ యాజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే సిద్దిపేట, రాయపోల్, దుబ్బాక, తోగుట, మిరుదొడ్డి, దౌల్తాబాద్ మండలాల్లో ఉచిత సర్వీస్ క్యాంపు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పవర్ ట్రాక్ షోరూం డీలర్లు ఎల్.సతీష్ రెడ్డి, ఎన్.శ్రీనివాస్ రెడ్డి, కంపెనీ సేల్స్ ఎబిఎం జి.రాంప్రసాద్, సర్వీస్ ఏఎస్ఎం అరుణ్, ఈటీఎం రాకేష్ , సేల్స్ సర్వీస్ సూపర్వైజర్లు, మెకానిక్ బృందం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో బాలికలకు హెచ్‌పీవీ టీకా





– ఆరోగ్య భారత్ ప్రభుత్వ లక్ష్యం
– మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన

ఆత్మకూర్, ఏప్రిల్ 21, (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో బాలికల ఆరోగ్య రక్షణకు ముఖ్యమైన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమంను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వారా వచ్చే క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పీవీ టీకాను తల్లిదండ్రుల అంగీకారంతో అందజేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్పందన మాట్లాడుతూ, హెచ్‌పీవీ వైరస్ కారణంగా మహిళల్లో గర్భాశయ ముఖ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ టీకా వేయించుకోవడం ద్వారా ఆ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని చెప్పారు. ముఖ్యంగా 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ టీకా ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుందని వివరించారు. బాలికల ఆరోగ్య భద్రత కోసం తల్లిదండ్రులు ముందుకు వచ్చి టీకా వేయించుకోవాలని ఆమె సూచించారు.అదేవిధంగా, బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత శుభ్రత, పోషకాహారం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. టీకా గురించి ఉన్న సందేహాలను కూడా విద్యార్థినులు సిబ్బందికి వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ వాసవి, ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం అశ్విని, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చెయ్యాలి

– ఈఆర్ఓ లను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చెయ్యాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి ఈఅర్ఓ లను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ గూర్చి ఈఅర్ఓ లతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గాల వారీగా దాదాపు సిద్దిపేట 53 వేలు, గజ్వేల్ 33 వేలు, దుబ్బాక 21 వేలు, హుస్నాబాద్ 18 వేలు ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పెండింగ్ ఉన్నందున వాటిని పూర్తి పారదర్శకంగా మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు. మ్యాపింగ్ కాని ఓటరు వద్దకు వెళ్ళి ఆయా మండలం వారిగా ఏఈఅర్ఓ పరిశీలన చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓ, సూపర్ వైజర్, జీపిఓ, ఏఈఅర్ఓ లచే అందరితో ఆయా నియోజకవర్గాల ఈఅర్ఓ డోర్ టు డోర్ పరిశీలన మ్యాపింగ్ జరిగేలా... గతంలో వారి నివాసం ప్రస్తుతం ఎక్కడున్నారో పరిశీలన చేసేలా నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో ఎస్ ఎచ్ జీ మహిళలను సైతం ఓటరు పరిశీలన చెయ్యడంలో భాగస్వామ్యం చెయ్యాలని సూచించారు. అర్బన్ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ కోసం ఒక టీం ను వేసి ఒక ప్రణాళిక ప్రకారం యాక్షన్ ప్లాన్ తయారు చేసి మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ వారు బిఎల్ఓ ల వారిగా పార్టీ ఏజెంట్లను నియమించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి పెండింగ్ అప్లికేషన్స్ డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులు నింపిన గురువుకి పదవీ విరమణ వీడ్కోలు







–చదువుకున్న పాఠశాలలోనే పదవీ విరమణ పొందటం ప్రత్యేకత.

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, ఏప్రిల్ 21.


తన బోధనతో వేలాది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, వారి జీవితాలలో వెలుగులు నింపిన తమ గురువు కంది తిరుపతి రెడ్డి మాస్టారుకి విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు పలికారు. పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన కంది తిరుపతిరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పినపాక మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, ఐఆర్ఎస్ కంది ప్రవీణ్ రెడ్డి హాజరయ్యారు. మండలంలోని ఏడుల్ల బయ్యారం గ్రామంలో జన్మించి, ఉన్నత విద్యను అభ్యసించి, తన సొంత మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించి, తాను చదువుకున్న పాఠశాలలోనే పదవీ విరమణ పొందడంతో ఈ కార్యక్రమానికి వేలాదిగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంది తిరుపతిరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేయడంలో కీలక పాత్ర పోషించిన కంది తిరుపతి రెడ్డిని గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కంది తిరుపతి రెడ్డి మాస్టారుగా ఎంతోమంది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారని, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని, వారి సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన జీవితంలో పదవీ విరమణ చేయక తప్పదని, వారు కేవలం పదవికి మాత్రమే విరామం తీసుకుంటున్నారని, వారి జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని వారు సేవలను కొనియాడారు. మరొక ముఖ్య అతిథి ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, ఎంతోమంది జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని అన్నారు. ఒక ఉపాధ్యాయుడు తాను చదువు చెప్పిన విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడే ఉపాధ్యాయునికి నిజమైన సంతోషమని, తను పాఠాలు చెప్పిన ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకునే మొదటి వ్యక్తి గురువు మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు గుర్తించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మరొక ముఖ్య అతిథి ఐఆర్ఎస్ కంది ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో కంది తిరుపతి రెడ్డి సారు ఇచ్చిన సలహాలు సూచనలు మరువలేనని, తాను జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడంలో తమ మాస్టారు ఎంతో కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొమరం నాగయ్య, కంది సుబ్బారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్ర ప్రగడ రామ్మూర్తి, దండా వెంకటరెడ్డి, కటుకూరు జగదీశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, నాగేశ్వరరావు, పీఈటి వీరన్న, ఏడూళ్ల బయ్యారం సర్పంచ్ వాగబోయిన చందర్రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గౌడిశాల రామనాథం, ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీల పట్ల బీజేపీ మనసు మారాలని కోరుతూ మహాత్మా జ్యోతి బాపూలే కి వినతి.బీసీ జేఏసీ నేతలు

**-ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ బిల్లు పెట్టాలి....బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 21:(తెలంగాణ పత్రిక):-

మహాత్మ జ్యోతిబాపూలే ద్వి శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల పట్ల బీజేపీ మనసు మారాలని కోరుతూ ఈ రోజు బీసీ జేఏసీ నేతలు మహాత్మా జ్యోతి బాపూలే కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ బిల్లు పెట్టాలని జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఎంతో వెనుకబడి దుర్భర స్థితిలో ఉన్నారని బీసీ ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్న బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. డి లిమిటేషన్ బిల్లు పట్ల ఉన్న హడావుడిబీసీ బిల్లు పట్ల ఎందుకు లేదో ఎన్డీఏ కూటమి చెప్పాలన్నారు.చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తేనే ఈ దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.::ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, బీసీ యువజన జిల్లా కార్యదర్శి ఉరిబండి శ్రీనివాస్ యాదవ్,బీసీ యువజన జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్, ఏఐఎమ్ఐఎమ్



జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల

**-ఆలయ చైర్మన్ పాడి రామకృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు**

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 21 ( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల కేంద్రంలోని అతి ప్రాచీన, పురాతన వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాలుఈ పరాభవ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ సప్తమి తేది :24-4-2026గురువారం నుండి వైశాఖ బహుళ పాడ్యమి తేదీ :2-05-2026 వరకు అధ్యయనోత్సవంలు 23-4-2026.నుండి 25-4-2026 వరకు చాత్తుమార, పరమపదోత్సవము సాయంకాలం 7:00 లకు 26-4-2026 ఆదివారం సాయంకాలం నుండి బ్రహ్మోత్సవములు ప్రారంభం సాయంకాలం 6:00 కు స్వస్తి పుణ్య వాచనం, ఋత్వీకరణము , రక్షాబంధనం ,అంకురారోపణ మరియు అగ్ని ప్రతిష్ట 27-4-2026 ఉదయం 10 గంటలకు నిత్య హోమం ధ్వజ రోహణ సాయంకాలం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం తేదీ 28-4-2026 మంగళవారం ఉదయం నిత్య హోమం సాయంకాలం స్వామివారి గ్రామ పర్యటన తేది 29-4-2026 బుధవారం ఉదయం 9 గంటలకు స్వామివారికి 108 కలశాల తో పంచామృతం అభిషేకం సాయంకాలం సదస్యము 30-4-2026 ఉదయం 9 గంటలకు లక్ష మల్లెల అర్చన, కుంకుమార్చన, సాయంకాలం దీపోత్సవం తేదీ 1-5-2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి సాయంకాలం శకటోత్సవము రథంగ హోమ రథం బలి 2-5-2026 ఉదయం 5 గంటలకు స్వామి వారి రథోత్సవం మొక్కులు మధ్యాహ్నం 12 గంటలకు చక్రస్నానం సాయంకాలం ద్వాదశ ఆరాధన సప్తవర్ణములు ధ్వజ అవరోహణం




ఏకాంత సేవ పండిత సన్మానంబ్రహ్మోత్సవాలు ముగుస్తాయని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షాలు పొందాలని, ఆలయ ధర్మకర్త చైర్మన్ పాడి రామకృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

## కామ్రేడ్ రంగయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**-సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్**

దేవరుప్పుల, ఏప్రిల్ 21 (తెలంగాణ పత్రిక):



కామ్రేడ్ రాపాక రంగయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు రాపాక రంగయ్య గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మరణించారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహం పై రమేష్ సిపిఎం జెండాను కప్పి నివాళులర్పించారు. అనంతరం రంగయ్య భార్య సరోజన, కుమార్తె స్వాతి, కుమారులు క్రాంతి, కిరణ్ లను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రాపాక రంగయ్య భూ పోరాటం గుడిసె వాసుల పోరాటం లో రంగయ్య కీలక భూమిక పోషించారన్నారు. స్థానిక ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న కామ్రేడ్ రాపాక రంగయ్య మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. రాపాక రంగయ్య స్ఫూర్తితో ఆయన ఆశయాలను ఉద్యమాన్ని ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, రైతు సంఘం నాయకులు కాసర్ల మాధవరెడ్డి, సింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ కొండ ఊర్మిళ మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి దాసగానీ బిక్షపతి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, కొంగరి రాములు, సిపిఎం నాయకులు మేడ కృష్ణ, నాయకులు సురేష్, చుక్కా రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మేడ యాదగిరి, మడుపల్లి యాదగిరి, రాపాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ ఐడి నమోదు చేసుకోవాలి: ఏవో వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి ,ఏప్రిల్ 21.

రైతులు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏవో వెంకటేశ్వర్లు సూచించారు.మంగళవారం పినపాక మండల కేంద్రం లో మాట్లాడిన ఆయన, రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణమాఫీ, పంట బీమా, రైతుల సబ్సిడీలు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలోకి జమ అయ్యే అవకాశం ఉంటుందని, పంట నష్టపోయినప్పుడు బీమా క్లైమ్ చేసుకోవడం సులభతరం అవుతుందని,భూమి, పంట వివరాలు ప్రభుత్వశీ దగ్గర రికార్డు అవుతాయి. దీనివల్ల సరైన సాయం అందే అవకాశం ఉంటుందని , పథకాల ప్రయోజనాలను పొందాలంటే ఫార్మర్ ఐడి నమోదు అవసరమని తెలిపారు.ఫార్మర్ ఐడి రైతులకు ఒక గుర్తింపు కార్డు లాంటిది. దీని ద్వారా ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల సాయాలు వేగంగా, పారదర్శకంగా అందుతాయని రైతులు తమ సమీప మీ సేవా కేంద్రాల్లో లేదా స్థానిక ఏఈఓల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే పాయం

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 21.



పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు ఆరవ శ్రీలత తన కొత్త గృహంలో గృహప్రవేశం నిర్వహించుకోగా, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అభినందించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందని పేర్కొన్నారు.అనంతరం ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కంది తిరుపతిరెడ్డి రిటర్మెంట్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం, స్థానిక సర్పంచ్ వాగబోయిన చంద్రరావు , భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, పినపాక సర్పంచ్ అలివేలు,వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు, స్థానిక ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మినీ గురుకుల బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 21.



తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పినపాక మండలం ,మినీ గురుకుల బాలికల విద్యాలయం, ఐలాపురంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్.ఎం. శకుంతల తెలిపారు. ఒకటవ తరగతిలో ప్రవేశాలతో పాటు ఐదవ తరగతిలో మిగిలిన బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి అర్హత కలిగిన స్థానిక గిరిజన విద్యార్థినుల నుండి దరఖాస్తులు స్వీకరించబడనున్నాయి. పినపాక మండలానికి చెందిన స్థానిక విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, స్థానిక విద్యార్థులు అందుబాటులో లేనిచో సమీప మండలాల విద్యార్థులకు రెండవ ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు.దరఖాస్తులు 21-04-2026 నుండి 07-05-2026 వరకు మినీ గురుకుల బాలికల విద్యాలయం లో అందజేయాలని కోరారు.రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,అభ్యర్థి సంతకం,ఆధార్ కార్డు,పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం,మొబైల్ నంబర్ తప్పనిసరి అని తెలిపారు. ప్రవేశాల ఎంపిక ప్రక్రియ లాటరీ పద్ధతి ద్వారా నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో సీబీఎస్ఈ సిలబస్ ప్రకారం విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కామారం తండాలో మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21

చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు ప్రాథమిక చికిత్సలు మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసు కున్న గ్రామస్తులకు వైద్య సేవలు అందించిన డాక్టర్లకు మల్లారెడ్డి హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ హలా వత్ మోహన్ నాయక్ ఉప సర్పంచ్ పంచాయతీ సెక్రటరీ స్వర్ణలత వార్డు మెంబర్లు మోహన్ చందర్ నరేష్ దేవుల గోపాల్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**-రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**



కామారెడ్డి, ఏప్రిల్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శి & కమిషనర్ శ్రీ స్టీఫెన్ రవీంద్ర మంగళవారం కామారెడ్డి జిల్లా కామారెడ్డిమండలం గర్గుల్ గ్రామంలోని ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ , గోకుల్ తాండా పీపీసీ ఐకెపిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి, ప్యాడీ కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించారు. ప్యాడీ కొనుగోలులో భాగంగా పని చేస్తున్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే రైతులకు చెల్లింపులు త్వరగా జరగేందుకు ఓ పి ఎం ఎస్ టాబ్లెట్లలో నమోదులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో మొత్తం 35,300 మెట్రిక్ టన్నుల ప్యాడీ కొనుగోలు జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి డి ఎం సివిల్ సప్లై డిఎస్ఓ వెంకటేశ్వర్ మార్కెటింగ్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు ను కలిసిన కామారెడ్డి న్యాయవాదులు



కామారెడ్డి, ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కోర్టులో కాలిగా ఉన్న జడ్జి లను నియమించి కేసు ల పరిస్కారం తొందరగా ఆయె విధంగా కాక్షిదారుల కు త్వరిత గతినా పరిష్కారం చేసి న్యాయం చేకూర్చాడానికి అదే విధంగా కామారెడ్డి కోర్టు లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కామారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల నారాయణ, బండారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజు, శ్యాంగోపాల్ రావు ,సీనియర్ న్యాయవాదులు జగన్నాతం, వెంకట్రాంరెడ్డి, ఏ శ్రీధర్, శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్.

# 10 గ్రాముల గంజాయి లభ్యం

**-వ్యక్తి అరెస్టు రిమాండ్**

దేవరుప్పుల, ఏప్రిల్21 (తెలంగాణ పత్రిక):

మండలంలోని సింగరాజు పల్లి లో ఓ వ్యక్తి వద్ద 10 గ్రాముల గంజాయి లభ్యం కాగా పోలీసులు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సింగరాజు పల్లి గ్రామంలో మంగళవారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన సుద్దపల్లి అనిల్ అనే వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద 10 గ్రాముల గంజాయి లభించినట్టు తెలిపారు. వెంటనే అనిల్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి జనగామ కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ అతనికి రిమాండ్ విధించినట్టు ఎస్సై వివరించారు.

# కామారం తండాలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

-సర్పంచు హలవత్ మోహన్ నాయక్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 21

చిన్న శంకరంపేట మండలం కామారం తండాలో రైతుల సౌకార్యర్థం వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. సర్పంచ్ మోహన్ నాయక్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధరపై వడ్ల కొనుగోలు జరిగేలా ఏర్పాటు చేయబడినట్లు గ్రామ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియ చేశారు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు సర్పంచు మోహన్ నాయక్ ఉప సర్పంచ్ విజయ సెక్రటరీ స్వర్ణలత సి ఓ బానోత్ రమేష్ మోహన్ సుభాష్ మరియు సెంటర్ఇంచార్జ్ భాస్కర్ రైతులు పాల్గొన్నారు.

## బోయినపల్లి మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ నల్ల మోహన్ వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండాకాలం తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. అనంతరం గ్రామంలో వేసవికాలంలో త్రాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామంలోని రైతుల బావుల నుంచి నీటిని సేకరించి సరఫరా చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో పలు బావులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిల్, వార్డు సభ్యులు బొజ్జ నరేందర్, దూస శ్రీనివాస్, నాయకులు మెరుపుల జలంధర్, మెరుపుల గంగాధర్, వాసల శ్రీనివాస్, బొడ్డు తిరుపతి, భీమనాథ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కామారం తండా సర్పంచ్ హలవత్ మోహన్ నాయక్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21



రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయి ఇద్దరు చిన్న పిల్లలను పోషించడంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి కామారం తండా సర్పంచ్ హాలావత్ మోహన్ నాయక్, పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత పాలకవర్గ సభ్యులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ నాయక్ తో పాటు పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత ఉప సర్పంచ్ విజయ పాలకవర్గ సభ్యులు మోహన్, చందర్, సుభాష్, శాంతి, సోనియా సుశీల, వినోద్ వారి కుటుంబా సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న నాయకులు

కామారెడ్డి , ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భీమయ్య లక్ష్మీరాజు గృహ యజమానులను అభినందిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల వల్ల పేదలకు సొంత ఇల్లు కలగడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ గౌడ్, మాజీ సర్పంచ్ రామా గౌడ్, వార్డు మెంబర్ రాము గోపాల్, గ్రామ అధ్యక్షులు కమ్మరి సిద్ధ రాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి

-భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షుడు విట్టల్ రెడ్డి

కామారెడ్డి, ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )



కామారెడ్డి జిల్లాలో రైతులు పండించిన పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం కొంతమేరకు మాత్రమే కొనుగోలు చేస్తామని కొర్రీలు పెట్టడం సరికాదని భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పైడి విఠల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం పంటలకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా కొనుగోలు కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ విధానాన్ని తొలగించాలన్నారు. పంటలు పండించి దేశానికి అన్నం పెడుతున్న రైతులను అడుక్కునేలా చేశారని, రైతులకు కావాల్సిన ప్రతీది కొట్లాడి సాధించుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్నకు క్వింటాలుకు రూ. 1,600 నుంచి రూ. 1,800 మాత్రమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వం మాత్రం రూ. 2400 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించిందన్నారు. అలాగే జొన్న పంటను ప్రైవేట్ వ్యాపారులు రూ. 1,800 నుంచి రూ. 2,000 వరకు మాత్రమే ఇస్తున్నారని, ప్రభుత్వం క్వింటాలుకు రూ. 3,749 ఇస్తుందన్నారు. దీనికోసం ప్రభుత్వం వెంటనే రైతు పండించిన పంటను మొత్తాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు చొరవ తీసుకొని పంటల కాంత వేయటంలో జాప్యం చేయవద్దని రైతులను ఇబ్బందుల గురి చేయవద్దని వారు నినాదాలు చేశారు.

# "ప్రజలతో మమేకం.. సేవలో సంతృప్తి

-జిల్లాతో విడదీయలేని బంధం

-ఎస్పీ చైతన్య రెడ్డి భావోద్వేగం

కామారెడ్డి, ఏప్రిల్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా తో ఏర్పడిన ఆత్మీయ అనుబంధం వెళ్లాల్సిందేకానీ మనసు ఒప్పుకోవడం లేదు. సవాళ్లతో నిండిన కేసులు, మహిళల భద్రత కోసం తీసుకున్న కఠిన చర్యలు, ప్రజలు తనపై ఉంచుకున్న నమ్మకం---ఇవన్నీ తన సేవా కాలాన్ని మరపురాని జ్ఞాపకాలుగా మార్చాయని కామారెడ్డి సబ్‌డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి భావోద్వేగంగా అన్నారు. జనవరి 1, 2025 న బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి సుమారు 14 నెలల పాటు జిల్లాలో సేవలందించి, తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం పదోన్నతి పొంది సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ గా వెళున్నారు. ఈ సందర్భండి కామారెడ్డి జిల్లాతో ఏర్పడిన అనుబంధాన్ని, తన అనుభవాలను పంచుకున్నారు. మొదటి పోస్టింగ్ ఏఎస్పీగా కామారెడ్డి తన మొదటి పోస్టింగ్ అని చైతన్య రెడ్డి తెలిపారు. ఇద్దరు ఎస్పీలతో కలిసి పనిచేసే అవకాశం తనకు అనేక విషయాలు నేర్పిందన్నారు. ఈ జిల్లాలో తాను పొందిన అనుభవం తన భవిష్యత్తు సేవా ప్రయాణానికి బలమైన పునాది అయ్యిందని పేర్కొన్నారు. కామారెడ్డి ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. అదే నాకు ఈ ప్రాంతంతో ఎమోషనల్ అటాచ్‌మెంట్ పెంచింది. వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నానా మనసు మాత్రం ఇక్కడే ఉండిపోతుంది. అని ఆమె అన్నారు. ప్రజలతో



నేరుగా మమేకమై, ముఖ్యంగా మహిళలు తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకొనే వాతావరణాన్ని సృష్టించగలిగామని చైతన్య రెడ్డి చెప్పారు.

# పాడి రైతుల ఆగ్రహం: కరీంనగర్ డైరీపై నిరసన, పాలు పారబోసి ఆందోళన





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో పాడి రైతులు ఆగ్రహంతో నిరసన చేపట్టారు. కరీంనగర్ డైరీ నిర్వాహకులు తమను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ పాల కేంద్రం వద్ద పాలను పారబోసి నిరసన తెలిపారు. గ్రామంలోని సుమారు 70 మంది పాడి రైతులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పాల కేంద్రానికి పాలు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. అయితే గత కొన్ని నెలలుగా వెన్న శాతం (ఫ్యాట్) తక్కువగా వస్తోందని పేర్కొంటూ తక్కువ ధర చెల్లిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పై అధికారులకు ఫిర్యాదు చేయగా, పాల సేకరణ యంత్రాన్ని మరమ్మత్తు చేసి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే కేవలం నాలుగు రోజులపాటు మాత్రమే సరైన ధర చెల్లించి, తిరిగి గత రెండు రోజులుగా మళ్లీ వెన్న శాతం తగ్గిందని చెబుతూ తక్కువ డబ్బులు ఇస్తుండటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పాల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ పాలను పారబోసి తమ ఆవేదన తెలియజేశారు. కరీంనగర్ డైరీపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకుని అక్కడికి వచ్చిన సూపర్‌వైజర్ నవీన్ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు.

## వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి



-టిజిఎన్పీడీసీఎల్ కర్నాటి వరుణ్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 21



తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. జిల్లాలో సాగుతున్న వివిధ విద్యుత్ అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు పర్యటనలోని ముఖ్యాంశాలు: వినియోగదారులతో ముఖాముఖి: పర్యటనలో భాగంగా తొలుత ఇల్లందు మండలం, ఒడ్డుగూడెం గ్రామంలోని నూతన పౌల్ట్రీ ఫామ్‌ను సీఎండీ సందర్శించారు. అక్కడ నూతన విద్యుత్ కనెక్షన్ పొందిన లబ్ధిదారుడు వీరభద్రరావు తో మాట్లాడారు. విద్యుత్ కనెక్షన్ పొందే ప్రక్రియలో సిబ్బంది పనితీరు, పనులు జరిగిన విధానంపై ఆరా తీశారు. వినియోగదారుడు సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సబ్ స్టేషన్ పరిశీలన: టేకులపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ఆయన పర్యవేక్షించారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నాణ్యమైన పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా స్టోర్స్ సందర్శన: పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపట్నంలో మొట్టమొదటిసారిగా నిర్మితమవుతున్న జిల్లా స్టోర్స్ ( డిస్టిక్ స్టోర్స్) ప్రాంగణాన్ని సీఎండీ సందర్శించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అధికారులతో సమీక్ష: ఈ పర్యటన సందర్భంగా జిల్లాలోని విద్యుత్ పరిస్థితిపై ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్





ఇంటెండింగ్ ఇంజనీర్ జి. మహేందర్, కొత్తగూడెం డివిజనల్ ఇంజనీర్ ( డి ఈ) ఎం ఆర్ టి డి ఇ,ఏ ఏ ఓ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి . కేంద్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావుకు, ఇతర మేధావులు, హక్కుల కార్యకర్తలకు ఇచ్చిన NIA నోటీస్లను వెనక్కి తీసుకొని. విచారణను ఆపాలి

**-మాస్ లైన్ నాయకుడు తిమ్మిడి హనుమంతరావు డిమాండ్**

ఏప్రిల్ 21( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి . కేంద్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు, ఇతర మేధావులపై ఎన్.ఐ.ఎ. ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ( ప్రజాపంద) ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు మంగళవారం దమ్మాయిగూడెం గ్రామంలో పార్టీ గ్రామ కార్యదర్శి ఉన్నం నరేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీలో తిమ్మిడి హనుమంతరావు పాల్గొని మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావుకు ఇచ్చిన ఎన్.ఐ.ఎ. విచారణ నోటీసును ఏప్రిల్ 22న బుధవారం నాడు ఖమ్మంలో విచారణను జరపడాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అణచివేతనూ, వేధింపులనూ ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్.ఐ.ఎ. నోటీసులు ఇవ్వడం మాట్లాడకుండా చేయటమే అన్నారు. రాజ్యాంగ హక్కుల్ని, ఫెడరల్ స్ఫూర్తినీ కాలరాయడమే అన్నారు. దుఃఖాన్ని, సానుభూతిని వ్యక్తం చేయడాన్ని కూడా నేరంగా భావించడం ఏమిటని ప్రశ్నించారు. జరిగే పరిణామాలు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని అన్నారు. వీటి మీద గట్టిగా ఉద్యమించాలన్నారు. ప్రస్తుతం రాజ్యాంగ హక్కుల్ని, చట్టాల్నీ ఉల్లంఘిస్తున్నారన్నారు. అన్ని రంగాలనూ, వ్యవస్థలనూ కేంద్రం ఇష్టారీతిగా మలుచుకుంటున్నదన్నారు. కనీసం మాట్లాడలేని స్థితిని కల్పించుతున్నారని అన్నారు. వామపక్షాలు, ప్రజాస్వామికవాదులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ రోజు గట్టిగా నినదించకపోతే, రేపు మాట్లాడే అవకాశం లేకుండా పోతుందన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా ఎన్.ఐ.ఎ. చేస్తున్న ఘటనలపై రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. దేశంలో. రాష్ట్రంలో. వందలాది మందికి నోటీసులు ఇవ్వడం, విచారించడం చేస్తూ వుంటే చోద్యం చూస్తున్నదని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్నీ, ఫెడరలిజం లేకుండా చేసేట్లు, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాస్ లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచి సీనియర్ నాయకులు కూసు అప్పారావు. సాయిబాబా. ఉన్నం వెంకన్న. ఉన్నావ్ నాగేశ్వరరావు. షరీఫ్. పెంటయ్య. చారి ఉప్పలయ్య. దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తుమ్మల నాగేశ్వరరావు గారిని విమర్శించే అర్హత పువ్వాడ అజయ్ కు లేదు

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

ఏప్రిల్ 21( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండిపడ్డారు..తుమ్మల నాగేశ్వరరావు ను విమర్శించే నైతిక హక్కు ఆయన కు లేదన్నారు..పువ్వాడ అజయ్ కుమార్ తన రాజకీయ జీవిత చరిత్ర తెలుసుకోవాలని ఆయన హితవుపలికారు..అజయ్ కుమార్ మొదట సీపీఐ పార్టీ అని ఆ తర్వాత వైయస్సార్ సీపీలో చేరారన్నారు..అందులో నుంచి మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి అసెంబ్లీ టిక్కెట్ తెచ్చుకుని గెలిచి దీ=రా పార్టీ లో చేరింది నిజం కాదా అని ప్రశ్నించారు..మూడెకరాల భూమిని 59 జీవోని అడ్డం పెట్టుకుని రెగ్యులరైజ్ చేసుకున్నాడని ఆయన విమర్శించారు..మెడికల్ కాలేజ్ కోసం నిన్ను ఓట్లేసి గెలిపించిన ప్రజలను నట్టేట ముంచి దీ=రా పార్టీ లో చేరిన విషయం అందరికీ తెలిసిందే అని ఆయన అన్నారు.. మంత్రి పదవి కోసం సొంత పార్టీ వారిని ఓడించింది అజయ్ కుమార్ అని ఆయన ఆరోపించారు..ఆనాడు ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రమ్మంటే తుమ్మల నాగేశ్వరరావు వచ్చారని ఆయన అన్నారు..తెలుగుదేశం పార్టీలో ఉండి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ఆయన పనిచేసారన్నారు..కేసీఆర్ తన అవసరం కోసం తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోయిన పార్టీ లో చేర్చుకుని మంత్రి పదవి ఇచ్చారని ఆయన తెలిపారు.. తర్వాత కాలంలో తుమ్మల నాగేశ్వరరావు ను ఓడించి నువ్వు మంత్రి పదవి పొందిన విషయం జిల్లా ప్రజలకు తెలుసాన్నారు.. నీలాగా ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయించుకోవడం, మెడికల్ కాలేజ్ లు తెచ్చుకోవడం, కాంట్రాక్టర్లను బెదిరించలేదని ఆయన చెప్పారు..జిల్లా అభివృద్ధి కోసం ఏ పార్టీ లో ఉన్న పని చేస్తున్నరన్నారు..యూరియా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలియని అజ్ఞాని పువ్వాడ అజయ్ కుమార్ అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు..కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియా అందించప్పటికీ ఒక యాప్ పెట్టి రైతులకు యూరియా అందించారన్నారు..ఈ సంవత్సరం వరి,మొక్కజొన్న అధికంగా పండింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు..ఖరీఫ్ సీజన్లో అరవై లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు..ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ముప్పై సెంటర్ల ద్వారా మొక్కజొన్న రోజుకు పది వేల క్వింటాళ్ల కొనుగోలు చేసేది కనిపించడం లేదా అని ఆయన మండిపడ్డారు..ఒకరిని విమర్శించే ముందు



తన రాజకీయ చరిత్ర తెలుసుకోవాలని ఆయన విమర్శించారు..తుమ్మల నాగేశ్వరరావు అనుభవం అంత వయస్సు నీకు లేదు అయిన ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు మారావు,భవిష్యత్తు లో ఇంకెన్ని మారుతావో అని ఆయన అన్నారు..నీ అక్రమ సంపాదన కోసం పార్టీ లు మారుతున్నావని ఆయన దుయ్యబట్టారు..ప్రజలు ఒకసారి బుద్ధి చెప్పారని మళ్లీ బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఖమ్మం ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు...

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





**-నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ ఏప్రిల్21(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట కు సంబంధించిన దేవదారికుంట తండా వద్ద ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి, కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా సమీక్షించిన జిల్లా కలెక్టర్, అక్కడికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు కోరారు ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పందించిన జిల్లా కలెక్టర్, కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ? 2400 రూపాయలు రైతులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ సూచించారు.తేమ శాతం 14 శాతం లోపు ఉండే విధంగా పంటను సిద్ధం చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. తేమ శాతం అధికంగా ఉంటే ధర తగ్గే అవకాశాలు ఉన్నందున, ఈ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, మొక్కజొన్న నాణ్యతపై కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు, అలాగే



కేంద్రంలో తూకం, నిల్వ, రవాణా వంటి ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఆర్డీఓ యాదగిరి, తహసీల్దార్ సైదులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) సీఈఓ కొమ్ము ఎల్లయ్య, ఆర్ఐ బలరాం, శివ, పీఏసీఎస్ మల్లేష్, రైతులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా జహీరాబాద్ఎంపీ సురేష్ షట్కర్

కామారెడ్డి, ఏప్రిల్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జహీరాబాద్ పార్లమెంటరీ పరిధిలోని కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ షెట్కార్ మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పథకాల ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా పాటిల్ కేవల్బాయి, కే. గంగమణి, పార్వతి, సునీత లకుకలిపి మొత్తం రూ. 1,62,000/- విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అవసర సమయంలో ఇలాంటి ఆర్థిక సహాయం లభించడం వల్ల లబ్ధిదారుల కుటుంబాలకు పెద్ద ఊరట లభించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారికి అండగా నిలబడటం ద్వారా సేవామార్గంలో ముందుకు సాగుతున్న ఎంపీ సురేష్ షెట్కార్ గారి పట్ల స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయం మరింత మందికి అందాలని, ప్రజల అభ్యున్నతికి ఆయన తీసుకుంటున్న చర్యలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి**



దేవరుప్పుల, ఏప్రిల్ 21 ( తెలంగాణ పత్రిక):

గర్భిణీలు, బాలింతలు చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వడ్లకొండ సావిత్రి అన్నారు. మంగళవారం మండలంలోని పొట్టిగుట్ట తండా అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం జరగగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రి స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ లో పిల్లలకు నర్సరీ, ఎల్ కె జి, యూకేజీ పిల్లల వయస్సుల వారిగా చదువు అందిస్తామన్నారు. టైమ్ టేబుల్ ప్రకారం,మంచి అలవాట్లు, ఆట, పాట, పూర్వ గణితం, సృజనాత్మకత ,బడికి సంసిద్ధత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పిలల్లకు, తల్లులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామని ఆమె వెల్లడించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల పిల్లలకు ఉచిత యూనిఫామ్ తో పాటు ప్రి స్కూల్, ఆట వస్తువులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమనికి స్కూల్ టీచర్ వినోద, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ ,అంగన్వాడీ టీచర్లు ఎల్లమ్మ, అనిత, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ & డ్రైవ్ తనిఖీల్లో 58 మందికి జరిమానాలతో పాటు జైలు శిక్షలు

**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి, ఏప్రిల్21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న డ్రంక్ & డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 58 మందికి న్యాయస్థానం జరిమానాలతో పాటు జైలు శిక్షలు విధించింది. ఇందులో 4 మందికి ఒక రోజు జైలు శిక్ష, మరో 4 మందికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా, మొత్తం 75,000/- జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర,ఐపిఎస్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రమాదాలు విధి కాదు -- మన నిర్లక్ష్య ఫలితమేఅని స్పష్టం చేశారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, ఒక్కరి నిర్లక్ష్యం వల్ల ఆ కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదుఅనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు.మద్యం మత్తులో స్టీరింగ్ పట్టడం అంటే ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని, క్షణికానందం కోసం చేసే తప్పు కుటుంబాలను చీకటిలోకి నెడుతుందని హెచ్చరించారు. మీ కుటుంబ క్షేమం కోసమైనా మద్యం సేవించి వాహనం నడపవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు.